సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 7 డిసెంబర్ 2023 : పేజీలు 14

## రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది : నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** జగన్ పాలనలో..రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నేర గణాంక సంస్థ నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు వివరించారు. పోలీసుల అకృత్యాల్లో 2022 ఏడాది ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో 3వ స్థానం, దక్షిణాది రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 375 అకృత్యాలతో మహారాష్ట్ర మొదటి స్థానం, 227 అకృత్యాలతో రాజస్థాన్ 2వ స్థానం, 221 పోలీసు అకృత్యాలతో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని తెలిపారు. అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ లో పోలీసుల అకృత్యాలు ఎక్కువ జరిగాయని తులసిరెడ్డి అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నట్లు స్పష్టం అవుతోందన్నారు.

## తుఫాను బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలి

**- ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి**

**- ఇతర నష్టాల గణనను త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**మిగ్ జాం తుఫాను బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని, తుఫాను ప్రభావిత గ్రామాలన్నింటినీ పూర్వస్థితికి పునరుద్ధరించాలని గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మిగ్జామ్ తుఫాను ప్రభావం పై అన్నమయ్య, నెల్లూరు, బాపట్ల, తదితర జిల్లాల కలెక్టర్లతో మరియు ఎస్పీలతో గౌరవ ముఖ్యమంత్రి బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుత తుఫాను బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించడం అనేది అన్నిటికంటే ముఖ్యమైనదని పేర్కొన్నారు. తుఫాను బాధితులు మా కలెక్టర్లు మమ్మల్ని బాగా చూసుకున్నారు అని చెప్పగలిగినప్పుడే కలెక్టర్లు వారి బాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు అవుతుందన్నారు. వ్యవసాయ భూములు నీటితో నిండి ఉన్నందున ఆ నీటిని తీసివేసి ఆ వ్యవసాయ భూములను పునరుద్ధరించాలని ఆదేశించారు. రైతులకు కలెక్టర్లు పూర్తి భరోసా ఇవ్వాలని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలపాలన్నారు. అలాగే, ప్రతి గ్రామంలో విద్యుత్తును పునరుద్ధరించాలని, రహదారులు ఏమైనా పాడైపోతే వాటిని మిగతా 2లో

## కడపలో పాగా ఎవరిది?




**-అధికార పార్టీ అభ్యర్థి ఎవరు...?**

**- టికెట్ కోసం అధికార పార్టీలో తీవ్ర పోటీ**

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:**2024లో రాబోవు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కడప గడ్డపై అభ్యర్థి ఎవరు అనే ప్రచారం ఉత్కంఠతజోరుగా సాగుతుంది. ప్రస్తుతం కడప అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీ నుండి గెలుపొందిన అంజాద్ భాష ఉపముఖ్యమంత్రిగా, మైనారిటీ మంత్రిగా కొనసాగుతున్నారు. 2014 ఎన్నికలలో కూడా అంజాద్ భాష కడప అసెంబ్లీ నుండి గెలుపొందారు. మళ్లీ 2019 ఎన్నికల్లో కూడా కడప నుండి గెలుపొంది సీఎం జగన్ క్యాబినెట్లో స్థానం సంపాదించారు. సీఎం జగన్ తన క్యాబినెట్ విస్తరణలో భాగంగా కొంతమందిని తన క్యాబినెట్ నుండి తొలగించి కొత్తవారిని క్యాబినెట్లోకి తీసుకోవడం జరిగింది కానీ కడప అసెంబ్లీ స్థానం నుండి గెలుపొందిన అంజాద్ భాషని మాత్రం తన క్యాబినెట్ లో అలానే కొనసాగిస్తున్నారు. కానీ అంజాద్ భాష ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ కూడా కడప పట్టణం పై ప్రత్యేక శ్రద్ధ చూపించడం లేదని గతంలో కడప పట్టణం ఎలాగా ఉండేదో ప్రస్తుతం కూడా అలానే ఉందని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ముందులాగే ఉందని కొందరు బాహాటంగానే చర్చించుకుంటూ అసమ్మతి వ్యక్తం చేస్తున్నారు. కానీ కడప లోనే మరికొందరు బలమైన మైనారిటీ వైసిపి నాయకులు కూడా వైసిపి పార్టీ తరపున టికెట్ ఆశిస్తున్నారు. అందులో ముఖ్యంగా చెప్పుకోవలసిన వ్యక్తి ప్రముఖ పారిశ్రామికవేత్త అఫ్జల్ ఖాన్. అఫ్జల్ ఖాన్ ఎన్నో సంవత్సరాలుగా వైసిపి పార్టీలోనే కొనసాగుతున్నారు. వైసీపీ పార్టీ ఏర్పడినప్పుడు తాను కడప అసెంబ్లీ స్థానం నుండి వైసీపీ టికెట్ ఆశించారు, కానీ ఆ అవకాశం సీఎం జగన్ అంజాద్ భాషకు ఇవ్వడంతో ఎమ్మెల్యే పదవి ఆయనను వరించింది. గత రెండుసార్లు అంజాద్ బాషా కి సీఎం జగన్ టికెట్ ఇవ్వడంతో ఈసారైనా తనకు సీఎం జగన్ టికెట్ ఇవ్వకపోతాడా అని అఫ్జల్ ఖాన్ ఆశిస్తున్నారు. కడప పట్టణంలో తన కంటూ ఒక మంచి క్యాడర్ ని కలిగి ఉన్న వ్యక్తి అఫ్జల్ ఖాన్. వైసిపి పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశ మహాశలో ఇంకొక వ్యక్తి డాక్టర్ సుహేల్. ఈయన మాజీ మంత్రి డాక్టర్ ఖలీల్ భాష కుమారుడు రాజకీయ నేపధ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. ఈయన కూడా కడప పట్టణంలో మంచి క్యాడర్ ని కలిగి ఉన్న వ్యక్తి ముస్లిం మైనారిటీ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న కడప అసెంబ్లీ స్థానం నుండి వైసీపీ టికెట్ ఆశిస్తున్న వారందరూ మైనారిటీలే వీరందరినీ సంతృప్తిపరిచి మిగతా 2లో

## బ్రిడ్జ్ నిర్మాణంలో ప్రభుత్వాల అలసత్వం

**-24 గంటలపాటు రెండు జిల్లాలకు రాకపోకలు బంద్**

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు ప్రవహించడం వల్ల రాకపోకల స్తంభించిపోగా అనుంపల్లి పాత ఆనంపల్లి ఎస్టీ వాసులు దాదాపు 24 గంటల పాటు బయట ప్రాంతాలతో రాలేక ఇబ్బంది పడిన మాట వాస్తవం దాదాపు తెలుగుదేశం ప్రభుత్వం 14 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి బ్రిడ్జి నిర్మాణము మరిచిన మాట వాస్తవం తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ పెద్దలు కూడా బ్రిడ్జి నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించకపోవడం ప్రజా సమస్యల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో తెలియజేస్తుంది ఇది గ్రామ సమస్యకు అయితే కాదు రెండు జిల్లాల రాకపోకలు నిలిచిపోయే రోడ్డ భవనాల శాఖ వారికి సంబంధించిన రోడ్డు మధ్యన బ్రిడ్జి కట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది ఏది ఏమైనాప్పటికీ అటు తెలుగుదేశం ప్రభుత్వం గానీ ఇటు వైఎస్ఆర్పిపి ప్రభుత్వం కానీ ఇలాంటి విషయాల పైన దృష్టి పెట్టకపోవడం అక్కడ నివసిస్తున్న ప్రజలకు తీవ్ర అగ్రహావేషాలు ప్రదర్శిస్తున్నారు దాదాపు 24 గంటల పాటు రాకపోకలు నిలిచిపోవడంతో అక్కడ వచ్చిన ప్రజల్లో పడిన బాధ వర్ణాతీతం ఇటు రాచపల్లి దగ్గర ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో కానీ ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయనేది వాస్తవం ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ పెద్దలు ఈ సమస్య పైన దృష్టి ఉంచి బ్రిడ్జి నిర్మాణాలలో పాలు పంచుకోవాలని నిర్మించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఉచితంగా డబ్బులు ఇస్తే.. దానాలు ఎవరైనా చేస్తారు

**-మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:**స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుచరుడు, పార్టీ కార్యకర్త పాతకోట బలరాం రెడ్డి ఎమ్మెల్యేకి ఉచితంగా డబ్బులు ఇస్తే.. ఎవరైనా దాన ధర్మాలు చేస్తారని. నియోజకవర్గ వైసిపి పాలనలో అరాచకాలు ఎక్కువయ్యా యని, అందుకనే తాను తిరిగి రాజకీయాలలోకి వచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. నెహ్రూ రోడ్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, తాను ఏనాడు టిడిపి నియోజకవర్గ టికెట్ తనకే వస్తుందని వెల్లడించలేదని, నిజాన్ని ఒప్పుకునే ధైర్యం వైసీపీ నాయకులకు లేదని, గత ప్రభుత్వ హయాంలో తాము పేదలకు రెండు సెంట్ల స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పుడు వైసిపి దానిని ఒక సెంటుకే పరిమితం చేసి పేదల కడుపు కొట్టిందని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గెలుపొందే వారికి, ప్రజాదరణ కలవారికే టిడిపి టికెట్ ఇస్తారని , ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే టిడిపి టికెట్ ఆశిస్తున్నట్లు ఆయనతెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో ప్రొద్దుటూరును శాంతియుతంగా ఉంచానని ఏనాడు అన్యాయాన్ని, అక్రమాలను, హింసా రాజకీయాలను ప్రోత్సహించలేదని అందువల్లనే రానున్న 2024 ఎన్నికలలో ప్రజలు తనని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కవుల రాకతో భువన విజయం గా మారిన రాయల చెరువు కట్టు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల రాయల చెరువు గట్టుపై వెలసిన భైరవేశ్వర స్వామి సన్నిధిలో ఆర్. వి. రామకృష్ణ అధ్యక్షతన, రాయల సేవా సమితి ఆధ్వర్యంలో రమ్యమైన కవన, కవితా మహోత్సవం వీనుల విందుగా జరిగింది. ఈ కవితా మహోత్సవంలో మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, పుట్టపర్తి సాహితీ పీఠం అధ్యక్షులు జింక సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో నవరత్న కవి పండితులు పాల్గొన్నారు. గొంటు ముక్కల గోవింద్, కుందారపు గురుమూర్తి, నూనె శ్రీనివాసులు, రామకృష్ణయ్య, సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, నాగసుబ్బయ్య, బొల్లు రామ్మోహన్,తుపాకుల శ్రీనివాసులు కవితాగానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ , అప్కోస్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి, వావిళ్ళ ప్రభంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ఆహుతులు అంతా చెరువుకట్ట ప్రాముఖ్యతను రాయలవారి ప్రచారంజక పరిపాలన ప్రాముఖ్యతను తెలుసుకొన్నారు. కవులందరినీ రాయల సేవా సమితి అధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు, బాలచంద్ర, వెంకటసుబ్బయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.

# అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరూ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పంపిణి - ఏపీజీబీ మేనేజర్ నీలావతి




**దువ్వూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో అకౌంట్ ఉన్నవారు ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యువజన పథకంలోచేరాలని గుడిపాడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నీలావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామం ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు అద్వర్యంలో ఇటీవల అనారోగ్యం తొమృతిచెందిన కొదివేండ్ల మహమ్మద్ షఫి కుటుంబ సభ్యులకు బ్యాంకు మేనేజరు కానాల నీలావతి 2 లక్షలు భీము చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ నీలావతి మాట్లాడుతూ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీము మొజన పథకంలో 436 రూపాయలు భీమా పాలసీ చేశారు. మహమ్మద్ రఫీ మృతి చెందడంతో రెండు లక్షల రూపాయలు మంజూరైనట్లు మేనేజర్ నీలావతి పేర్కొన్నారు. ఖాతాదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్యాషియర్ ఎస్ .శివప్రసాద్, అటెండర్ రవికుమార్, లైఫ్ ఇన్సూరెన్స్ ఎస్ఓ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల తరలింపును అరికట్టే వారే లేరా!

## -ప్రజా ప్రతినిధులు అధికార వ్యవస్థ పనితీరుపై విమర్శలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూరి రోడ్డు సరిహద్దు వెంబడి వెళ్తున్న చికెన్ వ్యర్థాల వాహనాలను రాకుండా చేయవలసిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధుల పైన ఉంది అటు అధికారులు కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని దానిపైన దృష్టి పెట్టకపోవడం బాధాకరము ఇంత పెద్దవ్యవస్థలో ఇలాంటి వ్యర్థాలు పోకుండా చేయవలసిన బాధ్యత చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అప్రమత్తత చేసే డిపార్ట్మెంటులో ఉన్నాయి అలాగే పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ దీనిపైన దృష్టి పెట్టవలసి ఉంది .ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి వ్యర్థాలు తరలించకుండా నిలువరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కుళ్లిన చికెన్ వ్యర్థాలను తరలించి రొయ్యల చెరువులో వేయడం వలన ప్రమాదకరమైనటువంటి వ్యాధులు వస్తాయి అని ప్రజలలో భయాందోళనలు ఉన్నాయి ఇటీవల వర్షాలు భారీగా పడటంతో అవి రాపూర్కి వెళ్లే దానికి వీలు కాకపోవడంతో చెర్లోపల్లి రోడ్డు దగ్గర ఉన్న చెక్పోస్ట్ వద్ద వాహనం నిలిపి వాగులో వేస్తునడం చూస్తే వ్యవస్థలో ఎంతవరకు పని చేస్తున్నాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇంత పెద్ద వ్యవస్థను ఉండి ప్రజాప్రతినిధులు ఉండి ఏది ఏమైనప్పటికీ చికెన్ వ్యర్థాలను పూర్తిగా నిలువరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది దీనిపైన సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలలో చైతన్యం వచ్చినంత వరకు కొంతమంది ఇలాంటి వ్యర్థాల ను తరలిస్తూ ఉంటారు అన్నది నగ్నసత్యం ప్రజలలో చైతన్యం రావాలి ఇలాంటి వాటిని నిరోధించాలి అని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు.

# సానుభూతితో వ్యవహరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**పునరుద్ధరించాలని ఆదేశించారు. తుఫాను వల్ల పాక్షికంగా గాని పూర్తిగా గాని కూలిపోయిన ఇళ్ల ను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే.. అంటు వ్యాధులను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ.... రైల్వే కోడూరు డివిజన్లో అరటి తోటలకు సంబంధించి నష్ట వివరాలను త్వరగా లెక్కించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటిపారుదలకు శాఖకు సంబంధించి పెద్దగా నష్టము జరగలేదని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్ కు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు 7 రహదారులు కొద్దిగా దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్కు వివరించగా వాటిని త్వరితగతిన పునరుద్ధరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. జిల్లాలో మొత్తం 19 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లుగా ఆరోగ్యశాఖ అధికారులు వివరించగా, అంటువ్యాధులను అరికట్టేందుకు సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని పరిశీలించిన దొమ్మలపాటి

**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** మదనపల్లి నియోజకవర్గం, నిమ్మనపల్లి మండలంలో మిచౌంగ్ తుఫాన్వల్ల పంటనష్టాన్ని పరిశీలిస్తున్న మదనపల్లి మాజీ శాసనస భ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ నాయకులు. పంట నష్టం జరిగిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తీవ్ర స్థాయిలో పంట నష్టం కలిగిన రైతులను కలసి మాట్లాడి ఆదుకుంటామని తెలిపారు. పుర్రా వెంకటరమణ, రెడెప్ప రెడ్డి, మునిరత్నం,చినబాబు,మల్లికార్జున, శ్రీనివాసులు, సుధాకర్ రావు, శంకర, లక్ష్మన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# కడపలో పాగా ఎవరిది..?



1.ఎస్ బి అంజద్ భాష, ఉప ముఖ్యమంత్రి 2. టీకే అప్జల్ ఖాన్ వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు 3. డాక్టర్ సుహేల్ అహ్మద్ వైయస్సార్సీపీ యువ నాయకులు 4. వి ఎస్ అమీర్ బాబు కడప మాజీ నియోజకవర్గ ఇన్చార్జి 5. ఉమాదేవి టిడిపి కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ 6.మాధవి టిడిపి కడప నియోజవర్గం ఇంచార్జ్ 7. గోవిందు నాగరాజు బిసి నాయకులు

**(మొదటి పేజీ తరువాయి)** సీఎం జగన్ ఎవరిని కడప గడ్డపై బరిలో దించుతారో వేచి చూడవలసిందే.. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే వర్గం వారు మాత్రం ఎవరు ఎంతలా ప్రయత్నించిన ఈసారి కూడా తమ నాయకుడికే టికెట్ వస్తుందని మళ్లీ తమ నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**తెదేపాలో టికెట్ కోసం పోటీ..**
**టికెట్ ఎవరిని వివరించునో...?**

2024లో రాబోవు అసెంబ్లీ ఎన్నికల కోసం టిడిపి పార్టీలో సైతం తమ తమ వ్యూహారచనలు చేసుకుంటూ తమ తమ బలాన్ని చూపించుకుంటూ టికెట్ ఆశిస్తున్న ఆశామహులు కూడా ఎంతోమంది ఉన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి పార్టీ నుండి అహమదుల్లా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలలో ఓటిపిపాలైన ప్పటికీ కడప నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జిగా చంద్రబాబు నాయుడు అమీర్ బాబు ను కొనసాగించారు. కానీ ఇటీవల కాలంలో కడప నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జిగా అమీర్ బాబును తొలగించి పార్టీ అధిష్టానం కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థి శ్రీనివాసులు సతీమణి మాధవిని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా నియమించింది. అమీర్ బాబు కూడా తనకంటూ ఒక ప్రత్యేక క్యాడర్ కలిగి ఉన్న మైనారిటీ వ్యక్తి. అమీర్బాబు టిడిపి పార్టీ కోసం బాగానే కష్టపడుతున్న తన తోటి ఇతర టిడిపి నాయకుల నుండి సరైన సహకారం అందడం లేదని కడప ప్రజలు అమీర్ బాబువర్గీయులు బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో 2024 ఎన్నికల కోసం టిడిపి పార్టీలో టికెట్ ఆశిస్తున్న ఇంకొక మైనారిటీ నాయకుడుకె.ఎస్ బర్కతుల్లా. ఈయన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎప్పటినుండో టిడిపి పార్టీలోనే కొనసాగుతున్న వ్యక్తి. ఈసారి 2024 లో జరగబోయే ఎన్నికలలో టిడిపి నుండి కడప అసెంబ్లీ స్థానానికి టికెట్ ఆశిస్తున్నారు. ఈసారి ఈయన మైనారిటీ అభ్యర్థిగా టిడిపి నుండి పోటీ చేయాలని తన వంతుగా తాను ప్రయత్నిస్తున్నారు. కడప నియోజకవర్గ అసెంబ్లీ స్థానంలో టికెట్ ఆశిస్తున్న ఇంకొక టిడిపి నాయకుడు ప్రస్తుత కడప పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న శ్రీనివాసులు (వాసు) తన సతీమణి మాధవిని కడప అసెంబ్లీ స్థానం నుండి బరిలోదించాలని ఆశిస్తూ తన వ్యూహం తాను రచించుకుంటున్నారు. అందులో భాగంగానే కడప నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జిగా ఉన్న అమీర్ బాబును ఇన్చార్జి పదవి నుండి తొలగించి తన సతీమణి మాధవిని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించుకోవడం జరిగిందని టిడిపి వర్గంలో సాగుతున్న చర్చ. ఒకే కుటుంబం నుంచి ఒకరిని పార్లమెంట్ అభ్యర్థిగా మరొకరిని సభ్యురాలిగా చంద్రబాబు నాయుడు టికెట్ ఇచ్చి ఎన్నికల బరిలో దింపితే ముస్లిం మైనారిటీ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న కడపలో టిడిపి అభ్యర్థి గెలవగలడా అనే సందేహం కలగక మానదు. కానీ టిడిపి జనసేన పార్టీలు కలిసి ఎన్నికల బరిలో దిగుతున్నందువల్ల టిడిపి పార్టీ కడపలో తప్పక విజయం సాధిస్తుందని టిడిపి వర్గీయులు భీమ వ్యక్తం చేస్తున్నారు. టిడిపి టికెట్ ఆశిస్తున్న వారిలో ఇంకొక వ్యక్తి ఉమాదేవి. ఈమె ఆలం ఖాన్ పల్లెలో ప్రస్తుత టిడిపి సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి కోడలు. సీనియర్ ఎన్టీఆర్ కాలం నుంచి రాజకీయాలలో ఉన్న వ్యక్తి లక్ష్మీ రెడ్డి. కడప అసెంబ్లీ టిడిపి పార్టీలో ఈయన ఒక బలమైన నేత. ప్రస్తుతం కార్పొరేటర్ గా ఉన్న తన కోడలు ఉమాదేవిని కడప అసెంబ్లీ స్థానం టిడిపి అభ్యర్థిగా బరిలో దింపాలని టిడిపి అధినేత తన కోడలు ఉమాదేవికి టికెట్ ఇస్తారని ఆశిస్తున్న ఆశామహులలో ఈయన ఒకరు. కడప పట్టణంలో మైనారిటీ లతోపాటు అధిక శాతం ఓట్లు బీసీ లవే. కడపలో బీసీ అభ్యర్థికి టికెట్ ఖరారు అయితే తాను కూడా బరిలో ఉన్నానని ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన కూడా పోటీ చేయడానికి తాను సిద్ధమని ప్రముఖ సోషల్ వర్కర్ , బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బిసి లకు ఈయన తన సొంత నిధులతో సేవ చేస్తూ వారికి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ఒక మంచి బీసీ నాయకుడు అనిపించుకున్న వ్యక్తి గోవిందు నాగరాజు. వైసిపి నుండి ప్రతిపక్షం టిడిపి నుంచి కడప అసెంబ్లీ స్థానానికి టికెట్ ఆశిస్తున్న ఆశామహులు ఇంతమంది ఉన్న అధిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపి మిగతా వారిని ఎలా సంతృప్తి పరుస్తుందో కడప అసెంబ్లీ సింహాసనం ఎవరిని వరిస్తుందో అని వేచి చూడాల్సిందే.

**బిజెపిలో టికెట్ ఎవరికీ..?**

కడప నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ గా మధుసూదన్ రెడ్డి బాధ్యత నిర్వహిస్తున్నారు వచ్చే 2024 ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థిగా మధుసూదన్ రెడ్డి పోటీ చేస్తారా లేక బిజెపి పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశామహులలో కందుల రాజమోహన్ రెడ్డి కూడా ఒకరు ఇటువంటి తరుణంలో బిజెపి అధిష్టానం ఎవరిని తన అభ్యర్థిగా కడప గడ్డపై నిలబెడుతుందో వేచి చూడాలి

# కులగననకు ప్రజలు సహకరించాలి : తహసిల్దార్

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో అశ్విని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కుల సంఘు నాయకులు, ప్రజలందరూ సహకరించాలని అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సాయి లీల ఉమా మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కులగనున్న కార్యక్రమానికి అందరూ సహకరించి, కుల గణన సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కులగనన నిర్వహించేందుకు రెవిన్యూ సిబ్బంది గ్రామాలలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు కులగననపై ప్రజా ప్రతినిధులు, కులసంఘ నాయకులు అవగాహన కల్పించాలని కోరారు. తంబళ్లపల్లి నియోజకవర్గం దూదేకుల చాంద్ బాషా మాట్లాడుతూ దూదేకుల కులస్తులకు ఇండియన్ హిందూ దూదేకులుగా కుల ధ్రువ పత్రం ఇస్తున్నట్లు తెలిపారు. అయితే ఇందువల్ల పలు సమస్యలు దూదేకుల కులస్తులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాకాకుండా ఇండియన్ ముస్లిం దూదేకుల కుల ధ్రువపత్రాన్ని మంజూరు చేస్తే ఎలాంటి సమస్యలు తలెత్తవని తెలిపారు. ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు



తెలియజేసిన చర్యలు తీసుకోవడం లేదని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి, ఇక నుండి ఇండియన్ ముస్లిం దూదేకుల కుల ధ్రువ పత్రాలను జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీడీవో అశ్విని, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# భారత రాజ్యాంగ రూపకకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**కడప మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు అన్నారు. భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని కొత్త కలెక్టరేట్ లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద నాగరాజు మాట్లాడుతూ విద్యలో అపార జ్ఞానాన్ని సంపాదించి జ్ఞాన సూర్యుడుగా పేరు తెచ్చుకున్న వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి సమర శంఖాన్ని పూరించిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న విద్య ఆర్థిక పరిస్థితులపై ఉద్యమాలు నడిపి మేమెంతో మాకంతాని రిజర్వేషన్లు సాధించిన పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగానికి నాయకత్వం వహించిన ప్రతిపా పాట వాళ్లను ప్రదర్శించి అఖండ భారతావనికి దశ దిశ నిర్దేశం చూపిన మహనీయుడు రూప శిల్పి, దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలేను తన గురువుగా భావించి 420 అధికరణ ద్వారా బి బీసీలకు ఎస్సీ ఎస్సీ ఎస్టీ లాగానే రిజర్వేషన్లు ఉండాలని చట్టంలో రూపొందించిన సమతావాది అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రధాన కార్యదర్శి మూలకాని త్రివిక్రమ యాదవ్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సిఆర్ఐ సునీల్ జయంత్, నగరకమిటీ అధ్యక్షులు జే. నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు పస్త%శీ% అంజి, ఆర్ల గంగయ్య ఓబయ్య, ఆర్ మునిరత్నం గౌడ్, కార్యాలయం కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ పాల్గొన్నారు

## జమ్మలమడుగులో...



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు రాజ్యాంగం పట్ల ఆయనకు ఉన్నటువంటి మేధస్సు పట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఉద్దేశంతోనే రాజ్యాంగాన్ని రచించిన ఏకైక వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు దేవదానం కాంగ్రెస్ నాయకులు మర్రి ప్రకాశం వెంకటస్వామి మరియు దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరులో...



**చెన్నూరు మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 63వ వర్ధంతి సందర్భంగా రామనపల్లె గ్రామములో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య, గ్రామ ప్రజల సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తంగేళ్ళ గురయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోని బడుగు బలహీన వర్గాలకు అనగారిన కులాల కోసం కుల వివక్షత రూపుమాపేందుకు అలుపెరగని కృషి చేశారని అదేవిధంగా భారతదేశంలోని ప్రతి ఒక్క వయోజనికి ఓటు హక్కు ఉండాలని ఆయన గట్టిగా పోరాడారన్నారు. అంతేకాకుండా ఆనాడే ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్త్రీలకు అన్ని హక్కులు ఉండాలని శాసనం చేయాలని కోరారని కానీ ఆనాటి లోక్ సభ ఆమోదముద్ర వేయలేదని ఆయన న్యాయశాఖ మంత్రికి రాజీనామా కూడా చేశారని గుర్తుచేశారు. అటువంటి మహోన్నత వ్యక్తి మన భారతదేశంలో పుట్టడము భారత దేశ ప్రజలు యొక్క భాగ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. పెంచలయ్య, ఎం. పెద్ద ఓబులేసు, చిన్నయ్య,రమణ,సుధాకర్, గంగయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో...



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నివ ్మనపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిరత్న,ప్రజాసేవా సంస్థ అధ్యక్షులు సహదేవ,జయన్న,తవళం సర్పంచ్ రెడ్డెప్ప,ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో...



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ శిల్పి,బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని “కుల నిర్మూలనా పోరాట అమర వీరుల దినం”గా వీసీకే పార్టీ – భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా జరుపుకున్నాయి. స్థానిక బెంగళూరు రోడ్డు నందలి న్యూ అంబేద్కర్ సర్కిల్ వద్ద వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ అధ్యక్షన జరిగిన ఈకార్యక్రమానికి విజయభారతి హై స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. సేతు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా వీసీకే మరియు బాస్ ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నికార్యక్రమంలో వీసీకే,బాస్ నాయకులు బురుజు లక్ష్మీనారాయణ, మునివెంకటప్ప, నీరుగట్టి రమణ,పీర్ బాషా,పి.రవిశంకర్, గిరిబాబు, వై. గంగాధర్,గిన్నెల మనోహర్ రెడ్డి,తలారి కృష్ణ,వై.చిన్నా, క్రాంతి, సొన్నికంటి రెడ్డెప్ప,రాయల్ సూర్య,జనార్దన్, నర్సి,రెడ్డిప్రసాద్,శ్రీకాంత్ తదితరులతోపాటు రాష్ట్ర గిరిజన నాయకులు కోనేటి దివాకర్,కోనయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,పీలేరు నియోజకవర్గం కన్వీనర్ ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి గజమాల వేసి,ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించిన అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు వివిధ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి భారతదేశానికి అతి పెద్దరాజ్యాంగం రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఒక గొప్ప మేధావుని,ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక పట్టణ మరియు మండల నాయకులు వై.సురేంద్రరెడ్డి,పి.సోమశేఖర్ వెంకటరమణ, మహమ్మద్, మహబాబ్ పీర్,రవి,సూర్య,పాలేటి,కాశీం,బక్షు,సయ్యద్,అబ్రాజ్,సోను, బయ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో...

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** బుధవారం నాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన టిడిపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబుబాకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, ఎస్సీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జ్యోతి శివశంకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జడ శివకుమార్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య యాదవ్, బీసీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చుక్కా యనాది, మైనార్టీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండెం కరిముల్లా, బూత్ కన్వీనర్ లో చేరి బాలాజీ, చింతల హరీష్, ఎన్టీఆర్ కేశవ, గొంటు పెంచలయ్య, నాజర్, గ్రామ/వార్డ్ కమిటీ అధ్యక్షులు తేజాల ఆనంద్, ఓబిలి మల్లికార్జున్ రెడ్డి, అనుగొలు విజయకుమార్, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో....



**పులివెందుల మేజర్ న్యూస్:** దేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక పాత ఆర్టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఔన్నత్యంతో పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడని కొనియాడారు. భారత నవ నిర్మాతగా, విప్లవాత్మక మార్పులతో దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని వారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో కోళ్ల భాస్కర్, ఆప్షన్ నెంబర్ దాసరిచంద్రమౌళి, కౌన్సిలర్ పురుషోత్తం, డేనియల్ బాబు, సూరి, చంద్రమౌళి, రంగనాయక స్వామి దేవస్థానం చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఫైర్ రామకృష్ణ, రాజకులయప్ప, వైకాపా నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పులివెందుల పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల యందు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం ఎస్ బిగ్ మరియు ఇతర అధ్యాపకులు కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ ట్రాక్టర్ ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర మరియు ఆయన గొప్పతనాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయమ్మ, రాజేష్, కీర్తి రెడ్డి, సాయి శ్రీనివాస్, రాజేష్ ఎస్వి సుబ్బారెడ్డి కే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జమ్మలమడుగులో...




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం భారత భారత రాజ్యాంగ నిర్మాత మేధావి డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జె ఎం ఎల్ బి సి మీటింగ్ పురస్కరించుకొని లిడ్ బ్యాంకు మేనేజర్ దుర్గ ప్రసాద్ మెప్మా అధికారి గంగులయ్య మాట్లాడుతూ కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ దాటించిన మహోన్నత మూర్తి మనకు ఆదర్శం అన్నారు..బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని తెలిపారు ఐదు ఉపాముఖ్యమంత్రి పదవులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారికీ నాలుగు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారన్నారు.. లిడ్ బ్యాంకు మేనజర్, నాబార్డ్ మేనజర్ జమ్మలమడుగు బ్యాంకు అధికారులు, డి ఆర్ డి ఏ ధనుంజయ్ మెప్మా అధికారులు %జూ% రసులమ్మ ఆర్ పి లు పాలొనడం జరిగింది.

## వేంపల్లెలో...



**వేంపల్లె మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి దశ దిశ నిర్దేసిస్తూ రాజ్యాంగం రాసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయగా దాన్ని వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతం పేరుతో ప్రజలను విడదీసే పాలన చేస్తోందని విమర్శించారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాదాపీర్, సిరాజ్, హిదాయత్, అహ్మద్, అంబేద్కర్ సేవా సమితి ఉపాధ్యక్షుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి పంట కొనుగోలుపై కేంద్రమంత్రికి ఎంపీ వినతి పత్రం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో పండించే కెపి ఉల్లి (కృష్ణాపురం ఉల్లి) పంటను కొనుగోలు చేసేందుకు కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీ లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ, సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్‌ని కలిసి, కె.పి ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. నాఫెడ్ ,ఎన్ సి సిఎఫ్ ద్వారా రైతుల నుండి నేరుగా కె.పి రకం ఉల్లిపాయల సేకరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో మైదుకూరు కేంద్రంగా కెపి ఉల్లిపాయలు కొనుగోలు కేంద్రం ఉండేదన్నారు. ఆ మాదిరిగానే ఈ ఏడాది కూడా కెపి ఉల్లిపాయలు కొనుగోలు చేసి కష్టాల్లో ఉన్న ఉల్లి రైతుల ఆదుకోవాలని ఎంపీ కోరారు. ఆదివారం రోజున దువ్వూరు మండలంలోని రైతులు ఎంపీ అవినాష్ రెడ్డిని మైదుకూరులో కలిసి కేపీ ఉల్లి సమస్యను తెలుపుకున్నారు

## తండ్రిని హత్య చేసిన కేసులో కొడుకు అరెస్ట్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుల వారి పల్లికి చెందిన సయ్యద్ మహమ్మద్ బాషా అనే వ్యక్తిని కొడుకు మహబూబ్ బాషా(32) 4వ తేదీన హత్య చేశారు. ఈ ముద్దాయిని ఓబులవారి పల్లి రైల్వే స్టేషన్ లో బుధవారం రైల్వే కోడూరు సర్కిల్ స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఓబుల వారి పల్లి సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి అతనిని అరెస్టు చేశారు. ముద్దాయి దగ్గరనుండి హత్య చేయడానికి ఉపయోగించిన కట్టెను స్వాధీనం కూడా చేసుకొని రిమాండ్ కు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## మీది బలిజ సంఘమా ? లేక వైస్సార్సీపీ అనుబంధ సంఘమా ?

### -తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో దేవర శిలాబండి పోవు విషయము ,సెంట్రల్ బోలె వార్డ్ వలన కలుగుతున్న ఇబ్బందులపై స్పందించిన బలిజసంగం నాయకులు ఆ సంఘం తరపున మాట్లాడారా కేక వైస్సార్సీపీ అముభంధ నాయకులుగా మాట్లాడారా అని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి ప్రశ్నిస్తున్నాము. ఈ సందర్భంగా వారు పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ ప్రశ్నించింది ప్రతిపక్ష శాసనమండలి సభ్యుడు ,సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వ అధికారులు లేక అధికార పార్టీ నాయకులు ,మధ్యలో మీకేం సంబంధమో సమాధానం చెప్పాలని అడుగుతున్నాము . విలేఖరుల సమావేశం పెట్టిన వారిలో చాలా మంది రామగోపాల్ రెడ్డి వద్దకు వచ్చి వైస్సార్ కుటుంబీకులు హిందువులకు అన్యాయం చేస్తున్నారు ,మాకు ప్రశ్నించే శక్తి లేదు మీరయినా మాట్లాడండి అని అడిగిన విషయం వాస్తవమా కాదా అని చెప్పాలని డిమాండ్ చెస్తున్నాము .మీరు ఈ విషయం మీద కాదని మీకు నచ్చిన దేవుని మీద ప్రమాణం చేస్తారా అని అడుగుతున్నాము .మీరు మా దగ్గరికి వచ్చిన విషయం నిజమని మేము ప్రమాణం చేస్తాము .మీరు బలిజలందరికి ప్రతినిధులు కాదు ,మీరు మీ పదవులను డబ్బులు పెట్టి కొనుక్కున్నవారు .పులివెందుల బలిజలకు టీడీపీ కి విడదీయరాని బంధం వుంది .సంఘం మీ వారి అభివృద్ధి కోసం పని చేయాలి.రాజకీయాలతో మీకేం పని .గరండాల వంక ఆక్రమణలకు గురికాలేదని మీరు సర్టిఫికెట్ ఇస్తారా ?సెంట్రల్ బోలె వార్డ్ అంటే ఏందో మీకు తెలుసా ?గత రెండు సంవత్సరాలుగా మెయిన్ బజార్ లో వ్యాపారాలు జరుగుతున్నాయా ?మీరేమయినా వాళ్లకి ప్రతినిధిలా ?మీరు మేము అభిమానించే శ్రీ కృష్ణదేవరాయల జయంతిని వైస్సార్సీపీ నాయకులు ఎవరూ పట్టించుకోలేదే ?మరి ఆరోజు సంఘం పెద్దలు ఎక్కడ పోయారు .మీరు బలిజలకు ప్రతినిధులా లేక వైఎస్ కుటుంబీకులకు ప్రతినిధులా ?2010 లో పాత సంతమార్కెట్‌లో కట్టిన షాపింగ్ రూములు పది సంవత్సరాలకే పనికి రాకుండా పోయాయా ?కట్టడాల క్రింద దేవర సిలబండి పోయేది సంప్రదాయమా ?అది వూరికి అరిష్టం కాదా ?ప్రతి సారి జరుపుతున్న దేవరకు ఎన్ని లక్షల చందాలు వసూలు చేస్తున్నారు ,?యెంత ఖర్చుపెడుతున్నారు ?ఏ రోజయినా జమా ఖర్చులు ప్రజలకు చెప్పారా ?ల్లక్షలాది రూపాయలను వసూలు చేసి దోచుకు తింటున్నది వాస్తవం కాదా ?టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేవర పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తాం .బలిజ సంఘం నాయకులు రాజకీయాలు మాని మీ సంఘ ప్రజల బాగోగుల కోసం పని చేయమని కోరుతున్నాము .మీరు రాజకీయాలు చేస్తే మీ సంఘంలో ఎలా రాజకీయాలు చేయాలో మాకు తెలుసు. ఈ కార్యక్రమంలో ఓ వి రమణా రెడ్డి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి టి .వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం కన్నుల విందుగా జరిగింది. ఈ గ్రామోత్సవం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి అమ్మవారి శాల మీదుగా శ్రీ వేణుగోపాలస్వామి గుడి వద్దకు చేరింది. దాదాపు 200 మందికి పైగా కన్నె అయ్యప్ప స్వాములు కళశాలను చేత పట్టుకొని ఈ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు ఈ గ్రామోత్సవ ఊరేగింపులో పాల్గొనడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా కేరళ బ్యాండు, డీజే, మహిళల చెక్కభజన అందరిని ఆకట్టుకుంది.



## తుఫాన్‌కి నష్టపడిన పంటలను పరిశీలించిన, ఆర్‌డిఓ, యంయల్ ఏ మేడా



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండల పరిధిలో నిన్న తుఫాన్ దెబ్బకు నేలవాలిన పంటలను పరిశీలించిన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి ఆర్డీవో రామకృష్ణ రెడ్డి ఎమ్మార్వో సుబ్రమణ్యం రెడ్డి గలిబిరాజంపేట మండలం లోని వరదయ్య గారిపల్లి, కారంపల్లి, హస్తవరం చేర్లో పల్లి, బ్రాహ్మణపల్లి, లింగరాజుపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్యే వెంకట మల్లికార్జున రెడ్డి లిబిరాజంపేట మండలంలోని 2000 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనా వేసిన రెవెన్యూ అధికారులు దీంతో మండలంలో దాదాపు 90కోట్ల రూపాయలమేర రైతులు నష్టపోయినట్లు తెలిపిన ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి బిపంట నష్టాన్ని త్వరలో పూర్తిస్థాయి సమగ్ర దర్యాప్తు చేయించి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతాను అన్న ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి అన్నివిధాల నష్టపోయిన రైతన్నల కు ప్రభుత్వ సాయం అందిస్తామన్నా ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఎవ్వరూ అధైర్య పడవలసిన పనిలేదని రైతన్నలకు జగనన్న అండగా ఉంటాడని బరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి బిఅధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేటలో నియోజవర్గంలో నష్టపోయిన ప్రతి రైతుని ఇబ్బంది కలగకుండా నష్టపోయిన ప్రతి రైతుకు వారి వారి పొలాల్లోని పంటలను పరిశీలించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు త్వరితగతిన రిపోర్టు పంపించి రైతులకు తక్షణమే న్యాయం చేయాల్సిందిగా హార్టికల్చర్ అధికారులను ఆదేశించిన రాజంపేట శాసనసభ్యులు వెంకట మల్లికార్జున్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి సర్పంచులు ఎంపిటిసిలు వైఎస్‌ఆర్సిపి ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఓటర్లను నమోదు చేయాలి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా కొత్త ఓటర్లను విచారించి నమోదు చేసి దొంగ ఓట్ల నమోదు విషయంలో విచారించి చర్యలు తీసుకోవాలని టిడిపి చింతలహరీష్ కుమార్ కోరారు. రాజంపేటఅసెంబ్లీ నియోజక వర్గ కేంద్రమైన రాజంపేట పట్టణ పరిధిలోని సుద్దగుంతలు ఏరియాకు చెందిన ఓల్డ్ పి. యస్ 156, ప్రస్తుతం 160 పి.యస్ కి సంబంధించి తెలుగు దేశం పార్టీ తరపున బూత్ లెవల్ అసిస్టెంట్ అయిన చింతల హరీష్ కుమార్ ఓటర్ లిస్ట్ పరిశీలించి డోర్ నెంబర్ 5/730 ఇంటి వద్దకు వెళ్లి సదరు ఇంటి యజమానురాలైన లీలావతమ్మని, 160 పి. యస్ ఓటర్ లిస్ట్ చూపించి, వారి డోర్ నెంబరులో నమోదు అయిన కొత్త ఓటర్ పేర్లు,ఓటర్ ఫోటోలు చూపగా వీరిలో విశ్వరూప ఆచారి ఇక్కడే తన ఇంట్లో బాడుగకు ఉన్నారన్నారు. మిగతా ముగ్గురు అనగా సీరియల్ నెంబర్ 410, ఓటర్ ఐడి నెంబర్ జడ్ ఒ కే 2345015 – గణేష్ కందల, సీరియల్ నెంబర్ 411, ఓటర్ ఐడి నెంబర్ జడ్ ఒ కే 2340834 – ప్రశాంత్ మెడిదరాజు, సీరియల్ నెంబర్ 419, ఓటర్ ఐడి నెంబర్ జడ్ ఒ కె 2345270 – అహమద్ హోలీ షేక్ వీళ్లు ఎవరో తనకి తెలియదు అని తెలుపగా, సదరు విషయమును బుధవారం స్థానిక కార్యా లయములో అల్ పార్టీ లీడర్స్ మీటింగ్ నందు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామకృష్ణ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్, జనసేన నేతలు కోలాటం హరికృష్ణ, రామా శ్రీనివాసులు, మండ్ల నాగరాజు పాల్గొన్నారు.

## గంగమ్మ కుంట చెరువుకు భూసేకరణ

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలం లోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో గంగమ్మ కుంట చెరువుకు భూసేకరణలో భాగంగా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఈ భూసేకరణలో భాగంగా చెరువుకు సుమారు 6 ఎకరాలు చెరువు ఉండేలా ఆయన అన్నారు. అలాగేరైతులకు ఈచెరువు ఉండడంవల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అలాగే ఈ చెరువులో నీళ్లు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలోకి పైకి వస్తే రైతులకు ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు.

ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఈ చెరువుకు భూమి ఇచ్చిన రైతులకు భూమి విలువల ప్రకారం డబ్బులు వచ్చేలా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి , మండల సర్వే, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా జగనన్న ప్రభుత్వం

**రాజుపాళెంమేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు జగనన్న ఆసరాగా నిలిచారని మండల వైసీపీ అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామ సచివాలయం వద్ద పాలూరు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జెండాను ఎగరవేసి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ చెప్పిన తేదీ కల్లా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యాయన్నారు. మరోసారి ఏపీకి జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ఇంతకన్నా మరిన్ని ప్రయోజనాలు ప్రజలకు అందుతాయి అన్నారు . ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అందించే ధ్యేయంగా పల్లెల్లో పాఠశాల రూపురేఖల్ని మార్చి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో జగనన్న విజయవంతం అయ్యారన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం పాటుపడే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరో మారు అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## నూటికి నూరుపాళ్ళు చంద్రబాబు సీఎం అవుతారు

### -రాష్ట్ర మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ముస్తక్ అహ్మద్

**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలల తర్వాత జరిగే ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంత్రి అవుతారని రాష్ట్ర మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ముస్తక్ జోష్యం చెప్పారు. పీలేరు నియోజక వర్గ స్థాయి మైనారిటీల ఆత్మీయ సమావేశం బుధవారం టిడిపి కార్యాలయంలో కిషోర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది . ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలు ఆర్థికంగాను ఎదిగారని 50 వేల రూపాయలు ఇచ్చారని ప్రతి మహిళకు కుట్టు మిషన్లు ప్రతి విద్యార్థినికి సైకిళ్ళు పంపిణీ చేశారని నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఒక ఉర్దూ పోస్టు కూడా మంజూరు చేయలేదని రంజాన్ తోఫా ఇవ్వలేదని చంద్రబాబు ప్రతి సంవత్సరం ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యుడు కరీముల్లా మాట్లాడుతూ కడప జిల్లాలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమయ్యాయని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా వాటిని కాపాడుటకు చొరవ తీసుకోవడం లేదని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు పీలేరు మాజీ సర్పంచ్ మాజీ జడ్పిటిసి సభ్యుడు డాక్టర్ మల్లెల రెడ్డి భాష మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలలో విద్యావంతులు రాజకీయ చతురత కలిగిన వారు ఎంతో మంది ఉన్నారని వచ్చే టిడిపి ప్రభుత్వం లో మంత్రులు వారి సలహాలు తీసుకోవాలని మైనారిటీలు పలానా వ్యక్తికి ఓటు వేయాలని అనుకుంటే మాట తప్పకుండా ఓటు వేస్తారని పీలేరు నియోజకవర్గంలో సుమారు 40 వేల ముస్లిం ఓటర్లు ఉన్నారని తెలిపారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు పుంగనూరు నియోజకవర్గాలలోని మైనార్టీలపై తప్పుడు కేసులు పెట్టారని గత పది సంవత్సరములుగా జగన్మోహన్ రెడ్డి పై 12 కేసులు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం అతనికి వర్తాసు పలుకుతున్నారుతాను తన అన్న కలిసి పీలేరు నియోజకవర్గంలో 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని శాసనసభ్యుడుగాని, ఎంపీ గాని ఎలాంటి అభివృద్ధి చేయలేదని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పొద్దుటూరు మాజీ మున్సిపల్ చైర్మన్ ముస్తక్, కడపజిల్లా మైనార్టీ నాయకులు అమీర్ బాబు స్థానిక ముస్లిం నాయకులు అత్తర్ చాంద్ బాషా, షౌకత్, నౌలాక్, పెద్ద పీర్ల మోదీన్ సాహెబ్, అవిద్, రియాజ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్



**మాల మహానాడు మైదుకూరు అధ్యక్షుడు తిట్ల చిట్టిబాబు**

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మైదుకూరులోని కడప రోడ్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. మాల మహానాడు మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ మాల మహానాడు మైదుకూరు అధ్యక్షుడు తిట్ల చిట్టిబాబు మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు మరియు అగ్రవర్ణాల అయినటువంటి వారికి హక్కులను కల్పింపచేసి మనుషులందరూ సమానమైన అని చాటి చెప్పినటువంటి మహెూన్నత వ్యక్తి ప్రపంచంలో గర్వించదగ్గ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందని సమాజంలో అందరూ సమాన హక్కులతో కలిగి ఉండాలని సమాజంపై పరితపించిన అంబేద్కర్ పుస్తకాలు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అటువంటి మహనీయుని ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో ఆయన ఫోటోను తప్పనిసరిగా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐత బాబు ,లోకాయ పల్లి శ్రీను, సుబ్బయ్య, బాలసుబ్బయ్య, చిన్న, మాధవయ్య, కుమార్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు ప్రధాన రహదారి వద్ద ఉన్న పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బుధవారం ఉదయం అంబేద్కర్ 167 వర్ధంతిని పురస్కరించుకుని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ కులం పునాదులపై ఒక జాతిని ఒక నీతిని నిర్మిం చలేము అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారనితెలిపారు. కులాధారిత సమా జాన్ని కూలదోసి, మానవ సమాజాన్ని నిర్మించాలని ఆయన భావించారు. రాజకీయ ప్రతిఘటన పోరాటం, నిర్వహించి, ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అంబేద్కర్ కుల అసమానతలు, కులం స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలకు వ్యతిరేక మైనదనీ దానిని సమూలంగా నిర్మూలించి మానవ సమాజ మంతా ఒక్కటిగా ఉండాలన్నారు. సామాజిక ఆర్థిక న్యాయం జరగాలంటే సమాజంలో అంతరాలు అంతం కావాలని చెప్పారు. 1950 జనవరి 26నుండి అమల్లోకి వచ్చిన కేవలం ఒక శాసన గ్రంథం. 1917 రష్యాలో లెనిన్ నాయకత్వంలో ఏర్పడిన సోషలిస్ట్ విప్లవ ప్రభావం నాడు ప్రపంచాన్ని ప్రభావితం చేసింది. ఆ వెలుగులో అంబేద్కర్, లెనిన్, మా ర్టిన్ లూథర్ కింగ్, జోతి భాపూలే వంటి ఆధునిక తాత్వికుల నుంచీ, ఆధునిక కాల విప్లవ మహెూపాధ్యాయుల నుంచీ రెవ ల్యూషనరీ అంబేద్కర్ స్వీకరించారు. అంబేద్కర్ విద్య, వైద్యం ఎల్లవేళలా సంక్షేమ రంగంలో మాత్రమే ఉండాలని చెప్పారు. సామాన్య పేద విద్యా ర్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. నిరుపేదలకు సరైన వైద్యం అందలేదు. అంబేద్కర్ పరిశ్ర మలలో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని చెబితే నేడు కార్మికులకు కనీస వేతనం కూడా ఇవ్వని దుస్థితి. కార్మికులు కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్ర త కోసం చేస్తున్న సార్వత్రిక సమ్మెలు చూస్తున్నాం. అయన స్త్రీ సమాన త్వం కోసం హిందూ కోడ్‌బిల్ పెడితే అది ఆమోదం కాకపోవడంతో ఆయన రాజీనామా చేశారు. అంబేద్కర్ ఆశయాలను నిల బెట్టడడం, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రక్షించుకోవడం, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ ఉద్యమం మహెూన్నతంగా సాగాలి. అదే మనం అంబేద్కర్‌కుఅర్పించేనివాళిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి రమేష్, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రమేష్, దొంతిరెడ్డి రాజారెడ్డి ,కె రమణారెడ్డి , బత్తల సుబ్రహ్మణ్యం,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**పంతగాని నరసింహ ప్రసాద్**

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నివాసంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలిహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, హరి శంకరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,ఆర్థిక వేత్త,న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు రతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పల్లె రమేష్ కార్యాలయంలో డా. బి. ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పల్లె. సురేష్,కె. ఓబులేసు,కత్తి. ఓబు లేసు,నరసింహులు, తీట్ల.ప్రవీణ్, రమేష్, ఫుల్లయ్య, శ్రీనివాసులు, కుల్లాయప్ప, ఎరికల య్య,సుబ్బారాయుడు, మేరేసుబాబు లు, పాల్గొన్నారు.



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని బిజెపి నాయకులు కీర్తించారు. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకులు బర్నేపల్లె రవి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ కాలనీలో బాబా సాహెబ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగానికి కట్టుబడే మోదీ సర్కార్ దేశంలో పాలన సాగిస్తోందన్నారు. అనంతరం బీజేపీ రాజంపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జీ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారని,రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన జీవితాంతం దళిత జాతి సంక్షేమం,స్వేచ్ఛ కోసం కృషి చేశారు. సమాజంలో వివక్షకు వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారు. దళిత నేపథ్యం నుంచి వచ్చిన అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం పాటు పడుతూ భారత రాజకీయాల్లో ప్రముఖ స్థానాన్ని పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణయ్య వర్మ,మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,జిల్లా కార్యదర్శిబాలసుబ్రహ్మణ్యంయాదవ్,మల్లె నాయక్, శబరి, ప్రేమ్‌చంద్,వెంకటేష్,పూల నాగారాజు,రెడ్డి, కొండయ్య, మల్లికార్జున,వెంకటేష్,నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



**పీలేరు మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ అన్నారు భారత రాజ్యాంగం నిర్మాత స్వతంత్రం భారత తొలి న్యాయశాఖ మంత్రి భారతీయ సమాజంలోని అసమానతలపై ఆలూ పెరుగుని పోరాటం చేసిన యోధుడు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పీలేరు పంచాయతీ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు రామాచారి, విహెచ్ పి ఎస్ నాయకులు భాస్కర, ఎం ఆర్ పి ఎస్ పీలేరు ఇంచార్జ్ చరణ్ కుమార్, కె.వి పల్లి ఎం ఆర్ పి ఎస్ యువ నాయకులు రాజేష్, ప్రణీత్, ఎంఎస్‌పియశస్వినిరాజేశ్వరి, నాగరత్న, రేణుక, సుభాషిణి , రెడ్డి శేఖర్, మల్లికార్జున, రామాంజులు, ఎక్స్ ఎంపిటిసి జయరాం, సదాశివ, రెడ్డయ్య, సురేంద్ర పాల్గొన్నారు .

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శవంతం



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో 67వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవిఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఎంపీడీవో సుజాతమ్మ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ విలియం రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనల వల్ల నేడు ఎంతోమంది స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు భారతదేశంలో ఎంతో మంది పేదలు స్వేచ్ఛ స్వతంత్రాలు అనుభవిస్తున్నారు ఆర్థిక వ్యత్యాసాలను రూపుమాపడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కాకుండా ఒక గొప్ప ఆర్థికవేత్తని సూపర్డెంట్ బాబు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ జై చంద్ర విలేకరుల సంఘం అధ్యక్షుడు తుమ్మలూరు మునెయ్య ఉపాధి హామీ పథకం సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, దున్నుతల ప్రతాప్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి ,పొత్తపి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే గజమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆ మహానుభావుడిని 365 రోజులు



స్మరించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎందుకంటే ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రభువులను ఎన్నుకొనే గొప్ప అవకాశం ప్రజలకు కల్పించినందుకు గాను ,ప్రజలకు కావాల్సిన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం తో పాటు తమ హక్కులతో పరిపూర్ణమైన జీవితం అనుభవించడానికి తోడ్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని 365 రోజులు స్మరించుకోవాలని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయ లక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



**కలికిరి మేజర్‌న్యూస్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవీంద్ర, జయరాం తెలిపారు. బుధవారం బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభివృద్ధి కోసం, దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రచించి రిజర్వేషన్లు ఏర్పాటుచేసి మధ్యతరగతి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని, అలాగే అంటరానితనం నిర్మూలనకు విశేషంగా కృషి చేసి అంటరానితనం నిర్మూలన సాదించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అగస్తీశ్వర, శ్రీనివాస వర్మ, సిద్దయ్య, శ్రీనివాసులు, అశోక్, రమణ, యేసు రాజు తదితర ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రవికుమార్



మదనపల్లి తాలూకా రెండవ ఎస్సై రవికుమార్

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లి తాలూకా సెకండ్ ఎస్సై గా బుధవారం రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వెంకటేష్ బదిలీపై అన్నమయ్య జిల్లా ఎస్పీకార్యాలయానికి వెళ్లారు. ఆయన స్థానంలో రవికుమార్ చౌడేపల్లి నుంచి బదిలీపై మదనపల్లి తాలూకా రెండవ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.



# చేతికి వచ్చిన వరిపంట నాశనమైంది

భాకరపురం రైతులు ఆవేదన..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం తాకిడికి చేతికి వచ్చిన వరి పంట నాశనం అయిందని భాకరాపురం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల్లో పంట నూరుపిల్లు జరిగి ఉండేవని తీరా కోత దశలో వర్షం తాకిడికి పూర్తిగా నష్టపోయాం అన్నారు. ఇప్పటికే ఎకరాకు 30 నుంచి 35 వేల వరకు పంట సాగు కోసం ఖర్చు చేశామన్నారు. విపరీతంగా విచిన గాలులు వర్షం తాకిడికి వరి కర్రలు భూమిపైకి వాలడంతో గింజలు మోసులు వచ్చాయన్నారు, పూర్తిగా తడిసిపోయిన వరి వల్ల ఇప్పుడు పంట నూరుపిల్లు చేసిన ప్రయోజనం లేదని రైతులు తెలిపారు. సుమారుగా ఈ గ్రామానికి సంబంధించి 200 ఎకరాలకు పైబడి వరి పంట దెబ్బతినింది. ఇంకా మండలంలో ఆయా గ్రామాల్లో సాగు అయిన వరి పంట ఈ వర్షం తాకిడి వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారు వరి పంట సాగు చేసి నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు, ప్రభుత్వాలు కూడా రైతుల పరిస్థితిని గమనించి ఆదుకోవాలని కోరారు..

# కుల జన గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

– ఎంపీపీ జయచంద్రారెడ్డి, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి, తహసిల్దార్ రమాకుమారి



మాట్లాడుతున్న ఎంపీపీ జయచంద్రారెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** కులగణన పకడ్బందీగా చేపట్టాలని దువ్వూరు ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రమాకుమారీలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ సభా భవనం నందు ఎంపిడిఓ అన్నపురెడ్డి జగదీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కులగణనపై సర్పం చులు ,ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సంక్షేమ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయ చంద్రారెడ్డి ,ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రమా కుమారులు పాల్గొని మాట్లాడుతూ కులగననపై అవగాహన కార్యక్ర మంలో తెలుసుకున్న అం శాలను మీ సచివాలయ పరిధిలోని వాలంటీర్లకు తెలిపి అవగాహన కల్పించా లన్నారు. మండలం లోని అన్ని సచివాల యాలలో డిసెంబర్ 9వ తేదీ నుండి 18వతేదీ వరకు 8సంవత్స రములపైబడిన వారం దరికి నిర్వహిం చాల్సిన కులగణనసర్వేపై స్థానిక ప్రజా ప్రతి నిధులు, మండల స్థాయి అధికారులు, సంక్షేమ సహాయ కులను సమన్వయ పరచుకొని కుల గణనసర్వేపైగ్రామాలలో ముం దుగాప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించి, సచివాలయ సిబ్బంది సర్వేచేయవలసిన కుటుం బాలకుముం దస్తుగాసమాచారాన్నిఅందించిసర్వే పూర్తిచేయుట లోసచివాలయసిబ్బంది,వాలంటీర్లకు పూర్తి సహ య సహకా రాలు ఇవ్వాలని ప్రజాప్రతి నిధులను కోరారు. కులగణనసర్వే ముఖ్య ఉద్దేశము పథకాల మంజూరికే కానీ ఎటు వంటిసర్టిఫికెట్ల జారీకి కాదన్నారు. కులగణన సర్వే కేవలం కులవివర ములుతెలుసు కొనుటకు మాత్రమే సర్వే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈ ఓఆర్డి శివప్రసాద్, ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్,ఎంపీటీసీలు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బొమ్మిరెడ్డిప్రతాపరెడ్డి, సర్పంచులు శ్రీని వాసులు రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**– అధికారులకు డీఎల్ డీఓ లక్ష్మిపతి అవగాహన**



మదనపల్లె,మేజర్ న్యూస్ : కుల ఆధారిత సర్వేపై సమగ్ర అవగాహన కలిగి సహకరించి నప్పుడు మాత్రమే అది విజయ వంతం అవుతుందని డియల్డిఒ లక్ష్మిపతి పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కుల ఆధారిత డేటా సర్వేపై అవగాహన కార్యక్రమం జరిగి ంది.ఈ కార్యక్రమానికి ఎంపిపి రెడ్డెమ్మ వెలుగు చంద్ర,తహసీల్దార్ మహబూబ్ చాంద్,ఎంపిడిఓ భాను ప్రసాద్ లు హాజరయ్యారు.ఈ సందర్బంగా డియల్ డిఓ లక్ష్మిపతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండలంలో 9వ తేది నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంద న్నారు. సచివాలయం సిబ్బంది,వాలంటీర్ ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటి సమాచారం సేకరించాలని తెలిపారు.ఇందులో కుటుంబం వివరాలు,వ్యక్తిగత వివరాలునమోదు చేస్తారని,ఈ వివరాలు గోప్యంగా వుంటాయని చెప్పారు.దేశంలో కుల గణన 93 ఏళ్ళ క్రితం జరిగిందని గుర్తుచేశారు.సరైన గణాంకాలు ఉన్నప్పుడు మాత్రమే అందరూ సమగ్రంగా అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందని సూచించారు.ఈ సర్వే కుటుంబ పెద్ద ఆమోదం తెలిపిన తర్వాత బయోమెట్రిక్ వేస్తేనే సర్వే పూర్తవుతుందని చెప్పారు.ఎంపిడిఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీనుండి జరిగే కుల ఆధారిత సర్వే వంద శాతం విజయవంతం చేయ డానికి అందరూ సహకారం అందించాలని కోరా రు.కుల గణన ద్వారా ఖచ్చితమైన జనాభా ఘనం కాలు వెల్లడికానున్నాయని తెలిపారు.ఈ సమావే శంలో అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, వైఎస్ఆర్సిపి నాయకులు వెలుగు చంద్ర,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శనం, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర వివిధ సంఘాల ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే పై అవగాహన



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వేపై వెంకటాపురం సచివాలయం లో మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి సచివాలయం సిబ్బంది వాలంటీర్ లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సచి వాలయం సిబ్బంది తోకలిసిప్రతి వాలంటీర్ వారి వారి పరిధి లోని ప్రతి ఇంటికి వెళ్ళి కులగణన సర్వే చేయాలని ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు



# భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న దొబ్బుడుపల్లి గ్రామస్తులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కొండాపురం మండలం దొబ్బుడుపల్లె గ్రామానికి చెందిన ప్రజలు రామంజల్, రమణయ్య,నాగ గోపాల్,పెద్దిరాజు స్వచ్ఛందంగా వచ్చి షూరిటీ భవిష్యత్తు గారెంటీబ్రాండ్లు నమోదు చేయడం జరిగింది. వీరికి జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి బాండు పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లా డుతూ ఇక్కడికి వచ్చి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు చేపించు కోవడంశుభపరిణామంఅన్నారు.నియోజవర్గంలోతిరిగిసంపార్టీ పైన అభిమా నంతో చాలామంది తెలుగుదేశం పార్టీ వైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు ఎక్కడచూసినాతెలుగుదేశంపార్టీకిప్రజల్లోమంచి ఆదరణ లభిస్తుందని అన్నారు జమ్మలమడుగునియోజకవర్గంలోఇంకా ప్రజలు ఎవరైనా బాబు షూరిటీభవి ష్యత్తుగ్యారెంటీచేపించుకోవాలనుకుంటేప్రతిగ్రామంలో తెలుగు దేశం బిఎల్ఎ లువస్తారుచూపించుకోవాలనికోరారు.కార్యక్రమంలో గంగరాజు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ట్యాబులు పంపిణీ చేసిన ఎంఈఓలు



దివ్యాంగులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రపంచ దివంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రం లో దివ్యంగా విద్యార్థినిల కు ట్యాబు లను మండల విద్య అధికారులు పరమేశ్వరయ్య, రమణ రెడ్డి పంపిణి చేశారు, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలం లో భవిత స్కూల్ గూడెం చెరువు లో ఇద్దరు దుష్టిలోపము విద్యార్థిని 8 క్లాస్ సంధ్య రాణి, ఎల్ఎంసి హైస్కూల్ వినికిడి లోపము గల విద్యార్థిని శ్రావణి 8 క్లాస్, జడ్.పి.హెచ్.ఐ.ఎస్ లో ముగ్గురు విద్యార్థినిలు మహిత, నిహారిక, అఖిల మొదలగు వారికీ ట్యాబు లు పంపిణి చేయడంజరిగిందిఈసందర్బంగా ఎంఈఓ రమణారెడ్డి ఎంఈఓ పరమేశ్వ రయ్య మాట్లాడుతూ దివంగులు ఈ ట్యాబు లు ఉపయోగించుకొని బాగా చదువు కోవాలి అన్నారు మీరు బాగా చెదువూకుంటే మంచి ఉద్యోగం లు వస్తాయి అన్నారు భవిత కేంద్రంలో ఐ ఈ ఆర్ పి సేవలు ఉపయోగించు కోవాలిఅన్నారు ఈ సందర్బంగా ఆటల పోటీలో గెలుపొందిన వారికీ ఎంఈఓ లుబహుమతులుపంపిణి చేసారుకార్యక్రమంలో ఐఈఆర్పిలు చంద్రమోహన్, అర్చన, సిఆర్పి రామ్మోహన్ రెడ్డి దివంగులు, పాల్గొన్నారు

# కొండాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మేకల సురేష్



కాంగ్రెస్ సీనియర్ నాయకుడుతో కొండాపురం మండలఅధ్యక్షుడుసురేష్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొండాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మేకల సురేషును నియమించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి తెలిపారు బుధవారం బ్రహ్మానంద రెడ్డి కార్యాలయం బి ఆర్ రెసిడెన్సి లో సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం సురేష్ మాట్లాడుతూ నాకు కొండాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవి రావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ పదవి వచ్చేందుకు సహక రించిన పిసిసి చీప్ గిడుగు రుద్దరాజు రాయలసీమ కార్యదర్శి జంగా గౌతమ్ డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు అసెంబ్లీ సమన్వయకర్త జకరయ్య వీరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ పదవి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని కొండాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయ పేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేటమండలంశ్రీ వీరాంజ నేయ స్వామి వారి దేవస్థానం, గండి క్షేత్రములో శాశ్వత నిత్యా న్నదాన పథకానికి చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం లద్దిగం వాస్తవ్యులు అక్కులరెడ్డిగారి వినీల్ కుమార్ రెడ్డి వీరి తల్లిదండ్రులు శ్రీమతి నీరజమ్మ, శంకర రెడ్డి లు 1,00,116 రూపాయలు విరాళం అందజేశారులి వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తాదులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతికి ఘనంగా నివాళులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పోరుమామిళ్లలోని అంబేద్కర్ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి , రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి , మండల జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, పోరమామిళ్ల మండల వైస్ ఎంపీపీ సి.బాష , చేన్ను రాజశేఖర్, అఖిల భారత మానవ హక్కుల సంఘం చీఫ్ గంగన్న ,అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు ముత్యాల ప్రసాద్ రావు, దళితసంఘంనాయకులు,ఉపాధ్యాయసంఘం నాయకులు,కార్మికసంఘంనాయకులు,ప్రజాసంఘా నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బద్వేల్ మాజీ శాసనసభ్యులు తిరిగి జయరాములు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న రాజ్యం రావాలంటే ఆయనఆశయాలనుఅందరూనెరవేర్చాలని, పేద, బడుగు, బలహీన వర్గాలు ఏకం కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నా రోజు రామచంద్రచారి, పల్లింశెట్టి పందరి, నాగయ్య కార్యకర్తలు ఆయనకు ఘననివాళులు అర్పించడం జరిగింది.



**అంబేద్కర్‌కు ఘన ఘన నివాళులు అర్పించిన పైడేపల్లి కిషోర్**

**తొండూరు మేజర్ న్యూస్ :** స్థానిక తొండూరు గ్రామం నందు అంబేద్కర్ విగ్రహానికి డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న 1891న జన్మించారని భారత రాజ్యాంగ నిర్మాత రాజకీయ నాయకుడు స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి స్వతంత్ర ఉద్యమ తొలి దళిత నాయకుడు వృత్తిరీత్యా న్యాయవాదని 1956 డిసెంబర్ 6 తారీఖున ఆయన మరణించాడని అంతేగాక బాబా సాహెబ్ నీకోసం జీవిస్తే నీలో నిలిచిపోతావ్ జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు మనిషికి మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నిటికీ కారణం గట్టి ఇటుక భవనాన్ని ఇలా నిలబెడుతుందో విద్యార్థులు కూడా సత్ ప్రవర్తన తో దేశాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేసిన మనసుల్లో దేవుడు అని పైడిపల్లి కొనియాడాడు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శంకరయ్య, గంగయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు



**– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్**

**వేంపల్లె మేజర్ న్యూస్:** దేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఔన్నత్యంతో పాటు ప్రజాస్వామ్యస్ఫూర్తినిప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడనికొనియాడారు. భారత నవ నిర్మాతగా, విప్లవాత్మక మార్పులతో దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, అలాంటి మహెూన్నతవ్యక్తిఅడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పాత బస్టాండ్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు ( రామాజీవర్గం )వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ మురళి ప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల చిన్న ఓబన్న, జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు సంగటి పుల్లయ్య పూలమాలవేసిఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతిని,ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనార్టీలు సమానత్వం కోసం పోరాడాలని అందరూ కలిసి ఉంటే రాజ్యాంగ హక్కులను కాపాడమే కాకుండా రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల చిన్న ఓబన్న మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడుతామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఎస్సీలకు కావాల్సిన హక్కులను. కాల రాస్తున్నారని గత ఏడు సంవత్సరాల నుండి రెడ్లు,కమ్మ నాయకుల పరిపాలనలోఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్లను విధుల నుండి దాదాపు లక్ష కోట్ల రూపాయలను బదలాయింపు జరపడం దారుణంగా ఉంది ఇప్పుడున్న ప్రభుత్వం ఎస్సీల కు భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేసిందన్నారు . ఈ కార్యక్రమంలో ఎం సుధాకర్ ఇ సుబ్రహ్మణ్యం ( అబ్బి) ఎం సత్యరాజు సి కె కుమార్ .ఏ ప్రణయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగా నిర్మాతకు ఘన నివాళి**

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డాక్టర్ ఎం వి ఆర్ ఆర్టీపీపీ లో యస్సి ఎస్టీ ఏంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సి నాగరాజు ముఖ్య అతిథిలుగా, భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతికిఅంబేద్కర్‌చేసిన సేవలు నిరూపమానమని అన్నారు. భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలన మార్గదర్శకాల విధాత, అయన బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమోగమని, అమహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ మన సంస్థ ప్రగతి పథంలో నడిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఎఫ్ యం యన్ సిద్దయ్య, పర్యవేక్షణ అధికారులు సోమశేఖర్ రెడ్డి, దేవేంద్ర నాయక్, వెంకట్రావు, శ్రీధర్, ఇతర విభాగల ఇంజనీర్లు, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ బ్రాంచ్ కార్యవర్గంతో పాటు కార్మిక సంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడు లోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజనుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకల సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు, మొదటగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా యువ నాయకుడు పగిడి తామస్ , టిడిపి మాజీ ఎస్సి సెల్ నియోజకవర్గ కార్యదర్శి ఓ సత్యం మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో ఒక అస్పృశ్య మహర్ కుటుంబంలో పుట్టి కుల నిర్మూలనకు, సమసమాజ నిర్మాణానికి అవమానాల అగ్నిలో పదునెక్కిన వ్యక్తిత్వం గల కుల నిర్మూలన పోరాట యోధులు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు అన్నారు. రాజ్యాంగంలో సర్వ మానవులకూ సమాన హక్కులను కల్పించిన దార్శనికుడు అంబేద్కర్,హిందూ కోడ్ బిల్లు ఆమోదించనందుకు నిరసనగా కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని రాజ్యాంగ నిర్మాతగా భారత జానకి దిక్సూచి గా నిలిచాడని,.ఆయన ఆశయాల సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమానికి దళిత బహుజన సామాజిక సలహాదారుడు పసుపుల అంబేద్కర్ ,దళిత నాయకులు గుడిమే అమర్నాథ్ ఓబులేసు ప్రవీణ్ అబ్రహాము ప్రభాకర్ రామ్మోహన్ శ్రీను యేసు రత్నం మార్కు రాజు దేవిడ్ మణి రావు మండలం లోని పలు గ్రామాలు నుండి యూత్ నాయకులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లు బహిష్కరిస్తూ ప్రభుత్వాలు పునరాలోచన చేసే ప్రయత్నం చేయాలి



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** కుల వివక్ష విభేదాలు లేని భారత సామ్రాజ్యాన్ని, రిజర్వేషన్లు బహిష్కరిస్తూ ప్రభుత్వాలు పునరాలోచన చేసే ప్రయత్నం చేయాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 61వ వర్ధంతి ఈ సందర్భంగా బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలలువేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల బిజెపి కార్యాలయాల నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.పట్టణ బిజెపి నాయకులు, , కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారని, సమకాలీన పరిస్థితులలో అస్పృశ్యతకు గురవుతున్న ప్రజలకు ఓటు హక్కు కల్పించి రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలోకడప జిల్లా కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్ర రావు, రాజుపాలెం మండలం అధ్యక్షుడు నరసింహులు, బిజెపి నాయకులు శరత్ బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఐహెచ్ఆర్‌పిసి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మైదుకూరు రోడ్డులోని పాండురంగ స్వామి దేవాలయం దగ్గరలో ఏపీ జాయింట్ సెక్రెటరీ మేకల వెంకటన్న , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మేకల వెంకటన్న మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు.. వివక్షను సమాజం నుంచి తరిమికొట్టేందుకు అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేందుకు రాజ్యాంగాన్ని రూపొందించారు అని కొనియాడారు , ఈ కార్యక్రమంలో దళిత సమైక్య ఎల్లయ్య, కురాకు దానియేలు,మేకల మైకేల్, మేసా రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**చెన్నూరు మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 63వ వర్ధంతి సందర్భంగా చెన్నూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,అధికారులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి.సుబ్రమణ్యం శర్మ,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ యర్రసాని మోహన్ రెడ్డి,వైసీపీ నాయకులురఘురామిరెడ్డి,సర్పంచ్‌తుంగా చంద్రయాదవ్, రజక కమిటీ సభ్యులు పిచ్చయ్య, యువనాయకులు నిత్యపూజయ్య పాల్గొని నివాళులర్పించారు.

## టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుటుంబానికే రెండు చోట్ల ఓట్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** టిడిపి ఇంచార్జ ప్రవీణ్ కుటుంబానికే రెండు చోట్ల ఓట్లు వున్నాయని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డితెలిపారు. బుధవారం తహ సీల్దార్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి ప్రొద్దుటూరు, కోగటంలో రెండు చోట్ల ఓట్లు వున్నాయని, ఫామ్ 7 ద్వారా డబుల్ ఓట్లు తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్లు వున్నా యని చెప్పే టిడిపి నాయకులు వారి ఇంచార్జ్ కుటుంబం డబుల్ ఓట్ల విషయంలో ఏమి సమాధానంచెబుతారోతెలపాలన్నారు. అనం తరంఆయన ఈ విషయమై తహసీల్దార్ నజీర్ అహ్మద్‌కుఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**రామాపురం మేజర్‌న్యూస్ :** విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చేతి వృత్తులకు సంబంధించిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈఓపిఆర్డిఉషారాణి అన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కుల వృత్తులకు సంబంధించినకులాలువారు 15 రోజులపాటు తమ కులవృత్తుల పైన ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని ఈ శిక్షణలో ఒక్కొక్కరికి 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కుల వృత్తులకు సంబంధించి సామాన్లకు రూ 15 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీనిలో ఎవరైనా విశ్వకర్మ యోజన పథకం ఆన్లైన్ లో చేసుకోవాలనుకున్నవారు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల లాగిన్ లో ఆన్లైన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఈ పథకము 2023 నుంచి 2027 వరకు ఐదేళ్లపాటు ఆన్లైన్లో లో ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన వారికి బ్యాంకులలో 5% వడ్డీతో రుణాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ : 80740 10854
98854 04140
76720 42522


## నారా లోకేష్‌ను కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహంతో ఉన్న ములకలచెరువు మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలసి తంబళ్లపల్లి నుంచి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయవలసిందిగా విన్నవించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు పార్టీ వీరాభిమానులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు ఏమేమి ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం నియోజక వర్గంలో ఉన్న వివత్కర పరిస్థితుల గురించి లోకేష్ దృష్టికి జయచంద్రారెడ్డి తీసుకువచ్చారు. తాను నియోజకవర్గంలో గత నాలుగైదు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలకు ధార్మిక కార్యక్రమాలకు విరా ళాలను అందజేస్తూ ఆపన్నులకు ఆర్థికంగా విద్యా పరంగా వైద్య ఖర్చులకు ఆర్థికంగాతన వంతు సహకారం అందజేస్తూ ప్రజలతో మమేకమ వుతున్నాను. . నేను మొరుసు కాపు రెడ్డి ఒక్కలిగ సామాజిక వర్గానికి చెందిన వాడను నాకు విశేషమైన బంధు వర్గంతో పాటు మా సామాజిక వర్గంలో కూడా ఆదరణ ఉంటుందని తెలియజేసు కుంటున్నాను. అంతేకాకుండా తన భార్య అయిన దాసిరిపల్లి కల్పన తరపు వారు కూడా అనేక గ్రామాలలో బంధుత్వాలతోపాటు ప్రజలతో సత్సం బంధాలు కలిగి ఉన్నారు.దీనికి తోడు నియోజక వర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి అమితమైన అభిమానం కలిగిన కార్యకర్తలు కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశమే అని మా నియోజకవర్గంలో ప్రత్యర్థులు సైతం ఒప్పుకుం టారు. ఇటువంటి అనుకూల వాతావరణంలో అక్కడ ప్రజల్లో పార్టీ పట్ల విపరీతమైన అభిమానం తన మీద ఉన్న ప్రేమ వాత్సల్యాలు బలంగా నాటుకొని ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ క్యాడర్ను అందరిని మీ ఆదేశాలతో కలుపుకొని పార్టీ ప్రతిష్టతకు పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు కృషి చేస్తానని మాకు ఒక్క అవకాశం ఇవ్వాలని లోకేష్ కు వివరించడం జరిగింది .. లోకేష్ కూడా అన్ని శ్రద్ధగా విని సానుకూలంగా స్పందించారు .ఇంతకు మునిపే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను కూడా జయ చంద్రారెడ్డి కలవడం జరిగింది. అయిన కూడా జయచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించారు.

## బడికాయలపల్లిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలం బడికాయలపల్లి గ్రామ పంచాయతీలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బి.కొత్తకోట మండలం బడికాయల పల్లిలో సంకల్ప యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డి శేఖర్, బీజేపీ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ జాయింట్ కన్వీనర్ బి.గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రామదాస్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల రమేష్, సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ , యువమోర్చా నాయకుడు హరీష్, స్థానిక నాయకులు వి.వి.రెడ్డి, శివలింగం, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## సాయినాథ్ శర్మకు అండగా ఉంటాం : రైతు పోరాటాన్ని విజయవంతం చేస్తాం

### విఎన్‌పల్లె మండల వెల్దుర్తి గ్రామ జన సైనికులు, నాయకులు..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని రైతుల కోసం అండగా నిలిచి పోరాటం చేస్తున్న తెలుగు నాడు రైతు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ కు మద్దతుగా వీరపనాయనపల్లి మండలం వెల్దుర్తి గ్రామ జన సైనికులు, గ్రామ ప్రజలు కమలాపురం లోని సాయినాథ్ శర్మ స్వగృహానికి విచ్చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం రైతుల సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాటానికి సిద్ధమై ముందుకు వస్తున్న సాయినాథ శర్మ వెంట తాము మనస్ఫూర్తిగా మద్దతు పలికి నడుస్తామన్నారు. నియోజకవర్గంలో గత రెండు దశాబ్దాలుగా నాయకు లందరిని చూశామని సాయినాథ శర్మ అలాంటి నిజాయితీ నిస్వార్థ ప్రజా సేవకుడు నియోజ కవర్గానికి చాలా అవసరమన్నారు. వీరపనాయన పల్లె మండల ంలో రైతుల కోసం పోరాటం చేసే నాయకులే కరువ య్యారనిఇటువంటిపరిస్థితుల్లో సాయినాథ్ శర్మలాంటి పేదల మనిషి ప్రజా నాయకుడు రైతు సంక్షేమం కోసం ముందుకు రావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. సాయినాథ్ శర్మను కలిసిన వారిలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజుల కుల యప్ప,పెద్దకులయప్ప బాలకుల అయ్యప్ప రామచంద్ర మోహన్, వెల్దుర్తి మాజీ సర్పంచ్ రామచంద్ర,రామ కృష్ణా, భయ్యా సుబ్బరాయుడు గురువయ్య తదితరులు బసిరెడ్డి పల్లె వాసులు శ్రీనివాసులు యాదవ్ మునయ్యా కలిసి మద్దతు ప్రకటించారు..



## పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యార్థుల కొరకు నిర్మించిన మరుగుదొడ్లలను శుభ్రం చేయడానికి బుధవారం ప్రభుత్వ అందజేసిన కెమికల్ మరియు వస్తువులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు ఎన్. వెంకటరమణ మరియు శంకరయ్య లు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని, దాని వలన ఎటువంటి దోమలు గాని, ప్రమాదకర కీటకాలుగాని రావని, శుభ్రంగా ఉంచుకోని ఎడల పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, పాఠశాల ఆవరణంలో మురికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిక, శ్రీదేవి, సురేఖ, ప్రమీల, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా పూలవేసి నివాళి అర్పించిన జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూల మాలవేసినివాళి అర్పించిన భారతీయ జనత పార్టీ అన్న మయ్య జిల్లా అధ్యక్షులుసాయి లోకేష్ ఈ సందర్భం మాట్లాడుఅంబేద్కర్ కన్న కలలు ఇపుడు మనం అనుభవ విస్తునాము ఆయన మన దేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు, కృష్ణ యాదవ్, సమ్మెట నరేంద్ర రాజు, వెంకట రామరాజు, విజయేంద్ర చౌదరి, నక్కా నాగేంద్ర, చిన్నా, రాఘవ పాల్గొన్నారు.

## కొన్న తోట గ్రామం చేరుకున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజవర్గం జమ్మలమడుగు మండలంలోని పొన్నతోట గ్రామం కు చేరుకున్న వికసిత భారత్ సంకల్పయాత్ర రథం. బుధవారం చేరుకుంది మాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ సి ఆదినారాయణ రెడ్డి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇంచార్జ్జ్ఞాన సుందరమ్మఅగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహులు,ఏపీవో పద్మావతి మెడికల్ ఆఫీసర్ తస్మియా, జూనియర్ అసిస్టెంట్ నరేంద్ర మొదలగు అధికారులు బిజెపి పార్టీ నుండి జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ సిజే కొండయ్య, మాట్లాడుతూ ఈ యాత్ర భారతదేశమంతా తిరిగి అవగాహన కల్పిస్తారని తెలిపారు రాయల సీమ మైనార్టీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు శ్రీ ఓబుళరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. బ్రహ్మానందరెడ్డి, కిసాన్ మోర్చా లక్ష్మినారాయణ, శేషారెడ్డి పల్లె సర్పంచ్ గురు శేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## సైదానిబీ మా దర్గాను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బెంగళూరు బస్టాండ్,స్థానిక బడే మకాన్ లోని సైదానిబీ మా దర్గాను మదనపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,పీలేరు నియోజకవర్గం కన్వీనర్ ఎస్.రెడ్డి సాహెబ్ మంగళవారం దర్శించుకున్నారు.గత మూడు రోజులుగా జరుగుతున్న ఉరుసు మహోత్సవాలలో భాగంగా ఆయన దర్గాను సందర్శించి ప్రత్యేక చదివింపులు చేశారు.దర్గాలు మతసామరస్యానికి కేంద్ర బిందువులన్నారు. హిందూ,ముస్లింఅనేతారతమ్యంలేకుండా అందరూ దర్గాలను దర్శించుకొని దైవకృపలకు పాత్రులవుతుంటారన్నారు.అనంతరం ఉరుసు మహోత్సవాలలోభాగంగాజరుగుతున్నఖవ్వాలీకార్యక్రమంలోనూ ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రెడ్డీ సాహెబ్ తోపాటు డాక్టర్ ఎస్.కె.బాషా, మహబూబ్ పీర్,మొహమ్మద్ అలీ,సయ్యద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# మామిళ్ళ ఓబుళమ్మ మృతికి రెడ్యం దంపతులు సంతాపం



### వారి కుటుంబం జీవితమంతా రెడ్యం కుటుంబంతోనే

**కాజీపేట మేజర్ న్యూస్ :** ఖాజీపేట మండలం, దుం పల గట్టు గ్రామానికి చెందిన మా అత్త మామిళ్ళ ఓబుళమ్మ (80) మృతి అత్యంత బాధాకరం అని వారి కుటుంబం మా తండ్రి మాజీ సర్పంచ్ కీ. శే. రెడ్యం సుబ్బారెడ్డి కాలం నుండి మా తోనే ఉన్నారని అలాంటి వ్యక్తి చని పోవడం, తాము జీర్ణించు కోలేక పోతున్నామని తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీమాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మి ప్రసన్న, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం అరుణా దేవి లు ఆవేదన వ్యక్త పరిచారు. మామిళ్ళ ఓబుళమ్మ దుంపలగట్టు లోని వారి స్వగృహం లో బుధవారం అనారోగ్యం తో మరణించారు. రెడ్యం దంపతులు ఓబుళమ్మ మృతదేహం పై పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తెదేపా మండల సీనియర్ నేత మామిళ్ళ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన అంత్యక్రియాల్లో రెడ్యం కుటుంబంతో పాటు వారి బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

– రాచమల్లు రవి శంకర్ రెడ్డి వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్, యువజన నాయకులు

– సమాజ సేవలో ప్రజలకు అన్నదానం చేపట్టిన ఆర్ ఆర్ ఆర్ యూత్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మైదుకూరు మార్కెట్ కూడలి నందు రవిశంకర్ రెడ్డి ఆర్ఆర్ఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి అభిమాని భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలుఇలాగే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని పేదలు అనాథలు విద్యార్థుల పట్ల సమాజ సేవలో ఆర్థిక సహాయంతో పాటు అనేక సేవలందిస్తు చీకటి బతుకుల చిత్రాలను వెలుగులోకి తెస్తూ కర్ణుడు వంటి హృదయంబలిచక్రవర్తివంటిదానం నేనున్నానని భరోసాను కల్పిస్తూ ప్రజల విద్యార్థులు యువత అభినందనలు పొందుతున్న వైయస్సార్ సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కార్యదర్శి యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయరనరంగంలో అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నతస్థానాలనుఅధిరోహించాలని అభిమానులు కార్యకర్తలు తెలపడం జరిగింది.



## అంబేద్కర్‌కి ఘనంగా నివాళిఅర్పించిన జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉండేటటువంటి అం బేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని కోరడం జరిగింది దళితులను కాపాడడానికి అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తెస్తే రాజకీయ పార్టీలు రాజకీయ నాయకులు ఈరోజు అదే చట్టాన్ని అక్రమంగా దళితులను ఉపయోగించుకొని సామాన్య కుటుంబాల మీద ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద చివరికి ప్రజల మీద కూడా అక్రమ ఎస్సీ ఎస్టీ కేసులో బనాయిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో దళితులను అంతమందించి డోర్ డెలివరీ చేసే స్థాయికి వైకాపా నాయకులు కార్యకర్తలు ఎదిగారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి జగన్ రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్లో నడుస్తోంది. ప్రజలకు స్వేచ్ఛలేదు వాక్ స్వాతంత్రం లేదు మాట్లాడితే స్టేషన్లకు ప్రజలను తరలిస్తున్నారు.ఇది ప్రజా స్వామ్యాన్ని కూని చేయడమే రాజ్యాంగాన్ని ఈరోజు రౌడీలు గుండాలు రాజ్య మేలుతూ ఏదేక్షగా అక్రమ సంపాదనలో వైకాపా నాయకులు ఆరితేరారు ఆంధ్రప్రదేశ్లో జగన్ అరాచకాల వలన ఒక కంపెనీ కూడా రాదు యువత జీవితం అంధకారంలోకి నెట్టివేశారు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్ష నాయకులు అణిచివేసేది కేవలం కోర్టు చుట్టూ తిరిగే దానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు అక్రమంగా భూములు పేదల నుండి లాక్కోవడం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఈ ప్రభుత్వం చేస్తున్న ఘనకార్యాలు ప్రజలందరూ 2024 ఎలక్షన్స్ లోజగన్ కు బుద్ధి చెప్పాలని మల్లి శెట్టి వెంకటరమణ కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య ,జనసేన నాయకులు కోలాటం హరి, గోపి ,కొత్తూరు వీరయ్య చారి ,నంద్యాల హరి ,చౌడయ్య, కిషోర్ ,పోలిశెట్టి శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి, తత్తురులు పాల్గొన్నారు.



# నేడు,రేపు మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ సమావేశం

– హాజరు కానున్న వివిధ దేశాల ప్రతినిధులు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు 7వ తేది మరియు 8వ తేదీలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ మరియు డేటా సైన్స్‌లో పని చేస్తున్న అకాడెమియా మరియు పరిశ్రమలకు చెందిన పరిశోధకులు, ఇంజనీర్లు శాస్త్రవేత్తలను వారి అప్లికేషన్‌లను ఒక చోట చేర్చడానికి ఒక ప్రధాన అంతర్జాతీయ సమావేశం కళాశాలలో జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా వారి తాజా రచనలు మరియు పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సాఫ్ట్-కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్, పర్సెప్షన్,కాగ్నిటివ్ సైన్స్, సైకాలజీ, డేటా అనాలిసిస్,ఐఓటీకి సంబంధించిన వివిధ సబ్జెక్టులపైప్రత్యేకసెషన్లు ఈ కాన్ఫెరెన్సు లో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తైవాన్ లోని ఇని ట్యూట్ఆఫ్ఇన్ఫర్మేషన్ సైన్స్, అకాడెమియా సినికా,ప్రొఫెసర్ డా.వెన్-లియాంగ్ హ్వాంగ్, జర్మనీ లోని ఈస్ట్‌బవేరియన్ టెక్నికల్ యూని వర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అంబ ర్గ్‌వైడెన్,ఎలక్ట్రికల్ విభాగం ఇంజనీ రింగ్,మీడియా కంప్యూ టర్‌సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ టట్యానా ఇవ నోవ్నా ,జపాన్ లోని గకుషయిన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ యుకారి శిరోటా, క్యాంపస్ హాగెన్‌బర్గ్ లోని యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అప్పర్ఆస్ట్రియా ప్రొఫెసర్ డాక్టర్‌పీటర్ బర్గ్‌స్టా లర్, స్విట్జర్లాండులోని విశ్వవిద్యాలయంఅప్లైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.సెడ్రిక్ బోర్నాండ్ యుఎస్ లోని యూనివర్శిటీ ఆఫ్ మెంఫిస్ గణితశాస్త్ర ప్రొఫెసర్ ప్రొఫెసర్‌డాక్టర్‌రాబర్ట్ కోజ్మా ప్రొఫెసర్ సంఘమిత్ర బంద్యోపాధ్యాయ,మెషిన్ ఇంటెలిజెన్స్ యూనిట్ డైరెక్టర్,ఇండియన్‌స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్, కోల్‌కతా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగాపాల్గొం టారన్నారు.రెండురోజులపాటు ఈ అంతర్జాతీయ సదస్సు కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** ట్టణంలోని అంబేద్కర్ నగర్ సమీపంలోని వై జంక్షన్ లో బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రాజకీయ పార్టీలు దళిత సంఘాలు బీసీ సంఘాలు ప్రజా సంఘాలు పట్టణ అభివృద్ధిసంఘం నాయకులు అంబేద్కర్ చిత్రపటాన్ని సర్కిల్లో ఏర్పాటు చేసి పూలమాలతో ఆవిష్కరించి ఘన నివాళి అర్పిం చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ మన భారత దేశానికి చేసిన సేవలను ప్రస్తుతం అమలవుతున్నరాజ్యాంగం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి రిజర్వేషన్ల తో పాటు ఆయన సమాజానికి చేసిన సేవ లు కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక హక్కులు విద్యా వైద్యం రోజు రోజుకు ప్రైవేటీకరణ విరిగిపోతున్నది సామాన్యునికి అందుబాటులో విద్యా వైద్యం తగ్గడం లేదన్నారు భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ని భారత దేశ పౌరునిగా చూడాలని డాక్టర్ అంబేద్కర్ కోరారు. కానీ బిజెపి ప్రభుత్వం మైనార్టీల పట్ల ఎన్ఆర్సి పేరు తో రెండవ తరగతి పౌరులుగా చూడటం సరైనది కాదన్నారు. ప్రవేట్ సెక్టార్ పరిశ్రమలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వై జంక్షన్ ను అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేసి శాశ్వత విగ్రహాన్ని ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేసికార్యాచరణ ప్రారంభించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ నాయకులు సుబ్బారెడ్డి, సిపిఎం నాయకులు బయన్న, కార్మిక నాయకుడు రాధాకృష్ణ దళిత సంఘం బీసీ సంఘం నాయకులు రెడ్డయ్య, కొండయ్య, సహదేవుడు, కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అభివృద్ధి సంఘం కన్వీనర్ వి అన్వేష్ నాయకులు నాగేశ్వరరావు, నేతాజీ భాష, జిలాన్ భాష, ఎర్రి స్వామి, జంగా భాస్కర్, దరియా సుభాష్, భీమన్న,నాగేంద్ర ఈశ్వరయ్య, రెడ్డయ్య టైలర్ బాషాసంజీవరెడ్డి ,నాగభూషణం రెడ్డి, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపికైనట్లు హెచ్ఎం శివమునెమ్మ పేర్కొన్నారు. నవంబర్ 10,11,12 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విధ్యార్థి శ్రావణ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. డిసెంబర్ 16 నుంచి 21 తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు చెప్పారు. ఎంపిక కావడం పట్ల హెచ్ఎం తో పాటు పిఇటిలు జయప్రద, ఫ్రాన్సిస్ రవికుమార్, రాజశేఖర్ తదితర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి విధ్యార్థిని అభినందించారు.

# అంగవైకల్యం శరీరానికే గాని మనసుకు కాదు

## వేడుకగా ప్రపంచ దివ్యాంగా దినోత్సవం..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** అంగవైకల్యం అనేది శరీరానికే తప్ప మనసు కాదని దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని మండల శాఖ అధికారులు లిల్లెమ్మ, విజయరెడ్డిలుఅన్నారు,బుధవారం మండల కేంద్రమైన వల్లూరులోని భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న పిల్లలను ప్రేమ అభిమానంతో చూడాలని వారిలో కూడా మంచి ప్రతిభ దాగి ఉంటుందన్నారు, భవితసెంటర్‌ద్వారాఈ పిల్లలకు మెరుగైన సదుపాయాలనుఅందిస్తున్నామన్నారు,వారికి ఇంకా ఎటువంటి అవసరాలైన తీర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు,వల్లూరుమెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులువిద్యావతిఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# సిపిఐ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాట ఆశయ సాధన కోసం అందరం పాటుబడాలని సిపిఐఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు పేర్కొన్నారు.కడపజిల్లా పోరుమామిళ పట్టణంలోఅంబేద్కర్ 67వ వర్ధంతి ని పురస్క రించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలువేసిఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారుమాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితోరాజ్యాంగంలో పొందు పరిచిన, రిజర్వేషన్ల కోసం పోరాడు దామని వారు పిలుపునిచ్చారు.న్యాయము, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నాలుగు స్తంభాలపై అంబేద్కర్ భారతరాజ్యాంగాన్నినిర్మించార న్నారు. పటిష్టమైన అతిపెద్దదైన భారత రాజ్యాం గాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం మార్పు చేసేందుకు, విచ్ఛిన్నం చేసేదుకుకుట్ర పన్నుతోందన్నారు. దీంతో ప్రజలకు సామాజిక న్యాయం, బావ స్వతం త్రం, సమానత్వ లేకుండా అరాచకాలు పెరిగే ప్రమా దం ఉందన్నారు. భారత ప్రజలు అప్ర మత్తమై, దేశాన్ని భారత రాజ్యాంగాన్నికాపాడుకుందామన్నారు..మోడీ ప్రభుత్వం మరొకసారి అధికారం లోకి వస్తే రిజర్వేషన్ ఎత్తి వేసే కుట్ర చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రభుత్వం రంగం సంస్థలను బడా కార్పరేట్ వ్యక్తులకు అమ్మి వేస్తున్నా రని ఆయన విమర్చించారు..దళితవర్గాలను కలుపుకొనిఅంబేద్కర్ పోరాటస్ఫూర్తితోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ,ఇన్‌సాబ్,డిహెచ్‌పిఎస్,మహిళా, రైతు సంఘాల నాయకులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, సఫా, చాంద్ భాషా, శ్రీనివాసులు, షాహిదా, విశ్వాసమ్మ, రవీంద్ర, రంగాచారి, సత్యనారాయణ, ప్రభాకర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటంతా నేలపాలు-రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడపజిల్లా పోరుమామిళ్ళమండలం లో మిచౌంగ్ తుఫాన్ వల్ల చేతికందే పంటపూర్తిగ నేలమట్టం కావడంతో రైతులకు తీవ్ర నష్టాల పాలు చేసిందని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, పోరుమామిళ్ళ మండల కార్యదర్శి రవికుమార్, కేశవ లు పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమామిళ్ళ మండలం లోని చిన్నాయపల్లి, మంగనపల్లి,చల్లగిరిగెల, కృష్ణంపల్లి, కొండుగారిపల్లి, గ్రామాల్లోసీపీఐ ఆధ్వర్యంలో పొలం బాట పట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అప్పులు తెచ్చి సాగుచేసిన పంటలు చేతికి అందే సమయంలో తుపాను నేలపాలు చేసి ,రైతు బతుకులు బుగ్గిపాలు చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.పంట దిగు బడిపై అన్న దాతలు ఆందోళన చెందుతు న్నారన్నారు. వరి చేలను ఏదోలా కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నా ఇంకా మనసులో భయం వెంటాడుతోందన్నారు.. పొలం లోకుప్ప లుగా వేసి దేవుడిపై భారం వేశారు. భారీవర్షం పడితేనష్టమేననివాపోతున్నారు. అలాగే కాశినాయన, కలసపాడు,,బి.కోడూరు, బ్రహ్మంగారి మఠం మండలాల్లో మీచోంగ్ తుపాను ధాటికిరైతులు సాగు చేసిన పంటంత నేలపా లైందన్నారు రాత్రనక పగలనక ఆరు గాలం కష్టించి అప్పులు చేసిన పంట తీరా కోతదశకువచ్చాక తుపాను నాశనం చేసిందని రైతులు వాపోతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుకు ప్రతి ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, మండల నాయకులు , రమేష్ ,రవీంద్ర, శ్రీనివాసులు, డి హెచ్ పి ఎస్ ప్రసాదు, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి

## నివాళులర్పించిన టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అసమానతల నిర్మూలనకు జీవితాంతం పోరాటం చేసి, అన్ని వర్గాలకూ సమన్యాయం జరగాలన్న దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జీవితం సదా ఆచరణీయం. భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా ఆయన నిలిచారు అని కొనియాడారు. అంతేకాకుండా అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకొని ముందు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ గురుకులానికి వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసిన పంజం సుకుమార్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో అనంతరాజుపేట ఎస్టీ మినీ గురుకులం బాలికలు పాఠశాల గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కరెంట్ లేక పోల్స్ దెబ్బతినడంతో గత మూడు రోజులుగా గురుకులంలో కరెంటు లేదు ,నీటి వసతి లేనందువల్ల, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి స్కూలు ఉపాధ్యాయులు తెలపగా వెంటనే స్పందించి తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు చేసి పిల్లలకు తాగునీరు భోజనం వసతికి స్నానంలకు ఏర్పాటు చేసిన పంజం సుకుమార్‌రెడ్డి కి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మకి పిల్లలుఉపాధ్యాయులుకృతజ్ఞతలుతెలియజేశారు.కార్యక్రమంలో వైయస్సార్సీపిగిరిజననాయకులు పాలెం కోట చంద్ర తది తరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వెంకటరమణ పద్మావతి కళ్యాణం , భక్తులకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులపట్టణంలోని పద్మావతి వెంకట రమణ స్వామి ఆలయంలో ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమైన అష్టబంధన కుంభాభిషేక కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అందులో బాగా గురువారం స్వామివారికి కల్యాణోత్సవం కార్యక్రమం తో పాటు సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమానికి బి వి ఎస్ ఆర్ లారీ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల పరిధిలో ఉన్న ప్రజలందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు పొందాలని వారు తెలిపారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
గురువారం 7 డిసెంబర్ 2023

## విద్యార్థి,యువజన,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆంధ్ర కేసరి రోడ్డులో ని జై భీమ్ భారత్ పార్టీ, విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ కి 67వ వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ,పిడిఎస్ఓ, పి ఎస్ వై ఎఫ్, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గద్దం నరసింహులు, ఓబులేసు కత్తి ,పల్లె రమేష్ లు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి దళితుల ముద్దుబిడ్డ న్యాయవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిసెంబర్ ఆరో తారీఖున 1956వ సంవత్సరమున ఆయన తుది విశ్వాస విడచడం భారతీయుల అందరికీ తీవ్ర నిరాశను మిగిల్చింది భారతదేశంలోని ప్రజలంతా ఒక రాజ్యాంగం ప్రకారం నడవాలని అహర్నిశలు కష్టపడి రెండు సంవత్సరాల 11 నెలల 28 రోజులలో అన్ని దేశాల చట్టాలను రాజ్యాంగాన్ని సేకరించుకొని భారతదేశం రాజ్యాంగం రచించడం జరిగింది అందులో దళితులకు గిరిజనులకు స్త్రీలకు ప్రత్యేక చట్టాలను రూపు కల్పన చేయడం జరిగింది పూర్తిస్థాయిలో దళితుల అభ్యున్నతి కోసం దళితుల భాగం కోసం ప్రత్యేక చట్టాల ద్వారా అణగారిన వర్గాలైన దళితులు అభివృద్ధి చెందాలని దళితులపై జరుగుతున్న దాడులకు ప్రత్యేక చట్టాల ద్వారా శిక్షలను ప్రభుత్వాలు కోర్టుల ద్వారా శిక్షించబడాలని ఆయన తెలిపారు ఆయన స్ఫూర్తితో ఈనాడు అనేకమంది దళితులు చైతన్యవంతంగా సమాజంలో ముందుండి ఉద్యమాలు చేయాలని రాజ్యాంగ హక్కులను కాపాడటం కోసం దళిత నాయకులు తమ వంతు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ లో ఏ ప్రభుత్వం మారినా దళితులపైనఖండాలు ఎక్కువ వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పిడిఎస్ఓ పి ఎస్ వై ఎఫ్ జై భీమ్ భారత్ పార్టీ నాయకులు శీను సురేష్ రమేష్ పుల్లయ్య రంగ మేరీస్ బాబు శేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు మదనపల్లె డివిజనులో కేంద్ర కరువు బృందం పర్యటన

– వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దీక్షా కుమారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో నేడు అనగా (గురువారం) కేంద్ర కరువు బృందం పర్యటిస్తుందని వ్యవసాయ శాఖ మదనపల్లి డివిజన్ సహాయ సంచాలకులు దీక్షా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె తమ కార్యాలయంలో మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో నెలకొన్న కరవు పరిస్థితులను క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించడానికి నియోజకవర్గంలోని తంబళ్లపల్లి మండలంలో ఎద్దుల వారి పల్లె,కన్నెమడుగు మరియు కురబలకోట మండలంలో పిచ్చలవాండ్ల పల్లెలో పర్యటించనున్నారని చెప్పారు. అదేవిధంగా మదనపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలో గల తంబళ్లపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని స్పష్టం చేశారు. ఇందులో తంబళ్లపల్లి మండలంలో 1642 హెక్టార్లలో వేరుశనగ పంట నష్టం జరిగిందని ఇందుకుగాను 2. 79 కోట్లు, బి.కొత్తకోటమండలంలోవేరుశనగ 7.70 హెక్టార్లు లో పంట నష్టం జరిగితే ఇందుకు 1.31 కోట్లు,మొక్కజొన్న 97 హెక్టర్లలో పంట నష్టంకు 12.13 లక్షలు,పిటియం మండలంలో వేరుశనగ 3198 హెక్టార్లలో 4.99 కోట్లు,కురబ లకోట మండలంలో వేరుశనగ 517 హెక్టార్లకు గాను 88 లక్షలు నష్టం అంచనా వేశామని చెప్పారు. మదన పల్లె నియోజకవర్గంలో గడిచిన మూడు రోజులుగా మైచాంగ్ తుఫానుకుగాను ప్రాథమికంగా మదనపల్లి మండలంలో వరి 189 హెక్టార్లకుగాను 689 మంది రైతులు,నిమ్మనపల్లి మండలంలో 214 హెక్టార్లలో వరిసాగు చేసిన 651 మంది రైతుల పంటకి పాక్షికంగా నష్టం వాటిల్లిందన్నారు.

## తెదేపా పిలుపుమేరకు చలో కలెక్టరేట్ కేసులో రెడ్యంకు నోటీసు ఇచ్చిన ఒకటవ పట్టణ పోలీస్

– ఇలాంటి నోటీసులతో భయపెట్టాలనుకోవడం మూర్ఖత్వమే రెడ్యం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగడుతూతెదేపా పిలుపు మేరకు చలో కలెక్టరేట్ కార్యక్రమం లో పాల్గొన్నందుకు 25 ఆగష్టు 2022 న అప్పటి తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డితో పాటు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, తెదేపా ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇంచార్జి ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్ తదితర 24 మంది పై 1 టౌన్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పి. సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆ మేరకు కడప నగరం లోని 1 వ పట్టణ కానిస్టేబుల్ కామనూరు నాగేష్ రెడ్యం కు ఖాజీపేట మండలం, వారి స్వగ్రామం దుంపలగట్టు లోని వారి స్వగృహం లో బుధవారం (6-12-23) నాడు సెక్షన్ 41-ఎ ఆర్ / డబ్ల్యు 41/(బి) సీ ఆర్ పీసీ కింద నోటీసు ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ.. మా పై 16నెలలు క్రితం కేసు నమోదు చేస్తే 16 నెలలు అనంతరం ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో నోటీసు ఇవ్వడం తెదేపా శ్రేణుల్ని భయ భ్రాంతులను చేసేందుకేనని ఇది వైకాపా ప్రభుత్వ మూర్కత్వానికి పరా కష్ట గా అని ఆయన ఎద్దేవా చేశారు. ఇలాంటి నోటీసు లతో, అక్రమ అరెస్ట్ లతో, దాడులతో తెదేపా నేతలను భయ భ్రాంతులను చేయడం ఎవరి తరం కాదని, మేము ఇంకా రెట్టింపు ఉత్సహం తో పని చేస్తామని, ఎవ్వరికి భయపడమని, భయం మా బయో డేటా లో లేదని రెడ్యం ప్రకటించారు.

## మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సిపిఎం నాయకులు గండి సునీల్ కుమార్ – తక్షణ సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు



మైదుకూరు మేజర్ న్యూస్ :మైదుకూరు మండలంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. తక్షణ సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు. నష్టపోయిన రైతులకునష్టపరిహారంచెల్లించాలి. బుధవారం మైదుకూరు మండలంలో "మిచౌంగ్ తుఫాన్" వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆందోళన తప్పదని బుధవారం మైదుకూరు పట్టణంలోని లింగాలదిన్నె గ్రామంలో నేలమట్టమైన వరి పంట, మొక్కజొన్న పంటలను పరిశీలించిన సిపిఎం నాయకులు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గండి సునీల్ కుమార్, గుర్రయ్య లు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి తుఫాను వల్ల పెను ప్రమాదం పొంచి ఉన్నదని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ముందస్తు సహాయక చర్యలకు సిద్ధం కావాలని ముందస్తు మీటింగులు పెట్టి పెడుతున్నారు తప్ప ఆచరణలో సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల వల్ల రోజువారి కూలీ చేసుకునే పేదలకు పూట గడవడమే కష్టంగా ఉందని అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని, జిల్లాలో ఆరా కొరగా సాగు చేసిన చేతికొచ్చిన వరి పంట, అరటి, మొక్కజొన్న, బొప్పాయి పంటలు పూర్తిగా చేలోనే నేలకొరిగిందన్నారు. జిల్లాలో అక్కడక్కడ సాగుచేసిన మినుము, సెనగ, ఉద్యాన పంటలు నేలబట్టమయ్యాయి అన్నారు. పత్తి పంట, పూల తోటలు పాడైపోయిందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉంటాయని చెబుతున్నప్పటికీ ఆచరణలో ఎక్కడ అందుబాటులో లేవని వరి కోత మిషన్లు యంత్రాలు పెద్ద పెద్ద వాళ్లకు మాత్రమే పలుకుతూ చిన్న మధ్య తరగతి వాళ్ల పరిస్థితి అయోమయంలో పడిపోయే పరిస్థితి వెదురుపడ్డాయని రైతులు ఆవేదనను వెల్లబుచ్చుకున్నారని వారు అన్నారు. కనీసం దాన్యం కప్పుకోవడానికి, పట్టలు సరఫరా కూడా ప్రభుత్వం నిలిపేసిందని రైతులు ఆవేదన ఉన్నారని వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి పంటల బీమా పెట్టుబడి రాయితీ పరిహారాన్ని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చెల్లించాలని, తక్షణం తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శేఖర్, సుధాకర్, పోలయ్య, బాబు, గురయ్య లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

–బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా 67వ వర్ధంతి వేడుకలు



**దువ్వూరు మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని జిల్లా బీఎస్పీ అధ్యక్షులు డిఎస్ జై రామ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగంగ బంగ్లా ఆవరణలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్ జయరాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతిని పురస్కరించుకొని డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు జయరామ్ ఆధ్వర్యంలో బంగ్లా లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు చింతకుంటలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించి దిశా దశ మార్చిన మేధావని నూతన సమాజా నిర్మానానికి పునాదులు వేసిన ప్రతిభ శాలి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఉద్యమాల స్ఫూర్తిప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీనరసింహ మైదుకూరు కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య పాల్గొన్నారు

## పోరుమామిళ్లలో ఘనంగా అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం కన్నుల విందుగా జరిగింది. ఈ గ్రామోత్సవం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి అమ్మవారి శాల మీదుగా శ్రీ వేణుగోపాలస్వామి గుడి వద్దకు చేరింది. దాదాపు 200 మందికి పైగా కన్నె అయ్యప్ప స్వాములు కళశాలను చేత పట్టుకొని ఈ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు ఈ గ్రామోత్సవ ఊరేగింపులో పాల్గొనడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా కేరళ బ్యాండు, డీజే, మహిళల చెక్కభజన అందరిని ఆకట్టుకుంది.

## బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించిన మేడా

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ శ్రీ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే కార్యాలయంలో నందు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి స్థానిక వైయస్సార్సీపి నాయకులతో కలిసి డాక్టర్ శ్రీ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆ మహినీయునికి ఘన నివాళులర్పించారుబిలిఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు కృష్ణారావు రాజంపేట పట్టణ గ్రామీణ జెసిఎస్ కన్వీనర్లు వడ్డే రమణా మందరం గంగిరెడ్డి గారు, పోలి మురళి రెడ్డి , దళిత నాయకులు సత్యాల రామకృష్ణ దాసరి పెంచలయ్య నాగు సుబ్బయ్య ఆరుముగం విశ్వనాథ్, కాకి చంద్ర ఎన్టీఆర్ కాలనీ సుభాష్ ,వెంకటేష్ , సత్యాల దీపలా , కాజా మొహుద్దీన్‌రాజేష్‌ఉదయ్‌భాస్కర్ రెడ్డి యూత్ లీడర్ రాజేష్ , పాల్గొన్నారు.



# రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు

– మదనపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య సూచన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** డ్రైవింగ్ చెయ్యాలంటే డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే సరిపోదని,డ్రైవింగ్ స్కిల్స్ కావాలని మదనపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య పేర్కొన్నారు.బుధవారం స్థానిక మోటార్ రవాణా కార్యాలయం నందు లైసెన్స్ కొరకు దరకాస్తు చేసుకున్న అభ్యర్థులతో ఆయన డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునే ముందుగా తెలుసు కోవాల్సిన స్కిల్స్ గురించి సోదాహరణంగా వివరిం చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తన వాహనంలో బయలుదేరేటప్పుడు విధిగా హెల్మెట్ ను ధరించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసినటు వంటి వ్యక్తులు దాదాపు 800 మంది ఒకటిన్నర సంవత్స రాల కాలంలో మరణించడం జరిగింద న్నారు.అందుకు పలు ఉదాహారణాలను ఆయన ఈ సందర్భంగా తెలపడం జరిగింది. అలాగే గమ్యం చేరాలానే ఆత్రుతలో మితిమీరిన వేగం వలన పలువురు తమ ప్రాణాలను కోల్పోవలసి వస్తున్నదని తెలిపారు. అలాగే మూడు నాలుగు చక్రాల వాహనదారులు తమ వాహనంలో బయలుదేరేటప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు.ఏదైనా అనుకోని అవాంత రాలు ఎదురైనప్పుడు సంభవించే ఆక్సిడెంట్ల నుండి సీట్ బెల్ట్ ధరించడం వలన ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని తెలి పారు.నేటి వాహనాలలో ఏదైనా ఆక్సిడెంట్ జరిగినప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకున్నప్పుడు మాత్రమే ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవుతాయని,సీట్ బెల్ట్ ధరించని పక్షంలో ప్రాణాలకు ఏమాత్రం భద్రం ఉండదన్నారు. వాహ నాలను నడిపేటప్పుడు పాటించవలసిన మరొక ముఖ్య విషయం వాహనదారులు తప్పనిసరిగా తమ చెప్పులను గానీ,షూస్ గానీ వేసుకునే ప్రయాణం కొనసాగించాలన్నారు.లేని పక్షంలో అవి బ్రేకులకు అడ్డుపడడం ద్వారా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు అధికమన్నారు.కావున ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహానాలలో బయలుదేరేటప్పుడు తమ మీద తమ తమ కుటుంబ సభ్యుల జీవితాలు ఆధారపడివున్నాయానే విషయం గుర్తించుకుని వాహనాలు నడుప వలసిందిగా అయన సూచించారు.

# శేష వాహనంపై వెంకటరమణ



**పులివెందుల మేజర్న్యూస్:** పులివెందుల పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అష్ట బంధన మహాసం భాభిషేకం కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవదేవుడైన కలియుగ వెంకటరమణుడు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బివిఎస్ఆర్ లారీ ట్రాన్స్పోర్ట్ బి వి సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు వరదాచార్యుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్‌కు వినత పత్రం అందజేసిన ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్న్యూస్ :** కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి , బుధవారం న్యూఢిల్లీ లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్ ను బుధవారం కలిసి వినత పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కెపిఉల్లిరైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఎన్ ఏ ఎఫ్ ఈ డి, ఎన్ సి సి ఎఫ్ ద్వారా రైతుల నుండి నేరుగా కె.పి రకం ఉల్లిపాయల కొనుగోలు చేయాలని ఆయనను కోరారు. ఇందుకు స్పందించిన రోహిత్ కుమార్ సింగ్ రైతులకు మేలు జరిగే విధంగా చూస్తామని ఆయనకు తెలిపారు.



# అభివృద్ధి లక్ష్యంగా కొనసాగిన మండల పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం



**కాశి నాయన మేజర్ న్యూస్:** కాశి నాయన మండలం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగిన మండల పరిషత్ర్ సర్వసభ్య సాధారణ సమావేశంలో మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామ సర్పంచులు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేశారు ఈ సభకు అధ్యక్షత వహించి నటువంటిమండల అభివృద్ధి అధికారి అయినటువంటి మైత్రి ప్రతి గ్రామానికి చెందినటువంటి సర్పంచులు వైద్యాధికారులు విద్యుత్ అధికారులు అధికారులు వెటర్నరీ డాక్టరు మరియు ఉపాధి హామీ మరియు వెలుగు ఆఫీసు సంబంధించినటువంటి అధికారులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు గతంలో ఉన్నటువంటి అన్ని రకాల సంబంధించినటువంటి సమస్యలను దృష్టికి తీసుకుని వచ్చి గతంలో ఆ సమస్యలు ఎందుకు తీర్చలేకపోయారో వాటి గల కారణాలను చర్చకు తీసుకొచ్చారు ప్రస్తుతం ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా ఉన్నాయి వాటిని ఎలా ప్రతి గ్రామానికి చెందినటువంటి ప్రజలందరూ కూడా అభివృద్ధిని సాధించే విధంగా మనం ఏ విధమైనటువంటి కార్యకలాపాలను చేపట్టాలి ప్రస్తుతం ప్రభుత్వము కొత్తగా ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఏ విధంగా అమలుపరచాలో వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి చర్చించడం జరిగి ందిప్రస్తుతం ఉన్నటువంటి వర్షాల కారణంగా ప్రజలు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి వాటిని తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ లందరూ కూడా సభాముఖంగా తెలియజేశారు. మండలంలో కొన్ని కొన్ని గ్రామాలలో త్రాగునీటికి సంబంధించినటువంటి బోరింగులు సక్రమంగా పనిచేయడం లేదని ఆ సమస్యల నుంచి ప్రజలు బయటపడేలా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ఏ కోరడం జరిగింది కచ్చితంగా పరిష్కరిస్తామని వారు కూడా సభాముఖంగా తెలియజేశారు

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించిన జనసేన నాయకులు



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు నియోజ కవర్గం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మామిళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మిచౌంగ్ తుపాను వలన నష్టపోయిన వరి పంటశ్రీ నగరం గ్రామ పరిధిలోని మొక్కజొన్న పంటలను పరిశీలించిన జనసేన నాయకులుఅలాగే శ్రీనగరం గ్రామానికి చెందిన రైతు గోశెట్టి రామ్మూర్తి తను సాగుచేసిన 5ఎకరాల మొక్కజొన్న పంట కూడా తీవ్రంగా నష్టపోయిందని కంటతడి పెట్టారు. మామిళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల పరిధిలో సాగు చేసిన సుమారు 100ఎకరాల వరిపంట చాలా వరకు ఈదురు గాలులకు ఒరిగిపోయిందని, కోతకు వచ్చిన పంట నష్టపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.పంటలు నష్టపోయిన రైతులు గోశెట్టి రామయ్య గోశెట్టి రామ్మూర్తి, రామ గోవిందు తదితరులు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు విపత్తులు ఎదురయ్యినపుడు అండ కోసం ప్రవేశపెట్టిన పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కట్టకుండా రైతు లను దగా చేసిన వైసీపీ ప్రభుత్వంనష్టపోయిన పం టలను జనసేన సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విశ్వేశ్వ రయ్య, కరీముల్లా, తేజ, గోవిందు పాల్గొన్నారు.



# భార్యపై భర్త దాడి



**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** మద్యానికి డబ్బు ఇవ్వలేదని కోపంతో భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి మదనపల్లిలో జరిగింది. ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు.. స్థానిక నీరు గట్టు వారి పల్లి రామిరెడ్డి లేఔట్ లో కాపురం ఉంటున్న రామాంజులు భార్య మంగళ (30) ఇంట్లో వంట పని చేస్తుండగా అప్పటికే మద్యం మత్తులో వచ్చిన రామాంజులు మద్యానికి డబ్బు కావాలని భార్యను నిలదీశాడు. ఆమె నిరాకరించడంతో ఆగ్రహంతోరెచ్చిపోయినరామానుజులు కూరగా యలుతరిగేకత్తితీసుకుని దాడి చేసి చితకబాదాడు. గాయపడిన బాధ్యతరాలని స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. ఘటనపై వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# నా మిగులు ఐదు సెంట్ల భూమి ఇప్పించండి

బాధితుడు వనిపెంట. మహబూబ్ హుస్సేన్



**కడప మేజర్ న్యూస్ :** కాజీపేట మండలం కే. బుద్దాయి పల్లె, సుంకేసుల పొలంలో నేషనల్ హైవే కి నా భూమి 0.50 సెంట్లు ఉన్నది అందులో 0.45 సెంట్లు భూమి హైవే రోడ్డుకు పోయినది మిగిలిన ఐదు సెంట్ల భూమిని చూపించమని వనిపెంట మహబూబ్ హుస్సేన్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుంకేసుల పొలంలో సర్వే నెంబర్ సర్వే నెంబర్ 73 బి/ 74 నందు 0.50 సెంట్లు భూమి గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని ఇటీవల నేషనల్ హైవే రోడ్డు విస్తరణ నందు 0.45 సెంట్లు తీసుకున్నారన్నారు. అందుకు కాను ప్రభుత్వం .045 సెంట్ల నాకు పారతోషికం అందింది అన్నారు. అయితే మిగిలిన 5 సెంట్లు భూమిని నాకు చూపించాలని గతంలో ఎమ్మార్వో కు ఆర్డిఓకు అర్జీ పెట్టుకున్నప్పటికీ నా 0.05 సెంట్ల భూమి అధికారులు ఇంతవరకు చూపలేదు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నా 0.05 సెంట్ల భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# రాచమల్లు రవి శంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆహార పొట్లాలు పంపిణీ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైయస్ ఆర్ సీపీ యువనాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగామైదుకూరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జీవిస్తున్న సాధువులకు ,వృద్ధులకు ఆహార పొట్లాలు, స్వీట్స్, జ్యూసు ప్యాకెట్స్,వాటర్ బాటిల్స్, అరటిపండ్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొండారెడ్డి, సురేంద్ర, చెన్నకేశవరెడ్డి , వెంకటేష్ ,సుబ్బారెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.





# వర్షం వస్తే ప్రజలకు ఇక్కట్లే

### వివిఎస్ అమీర్ బాబు, లక్ష్మీ రెడ్డి, మన్మోహన్ రెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలో తేలికపాటి వర్షం వచ్చిన ప్రజలకు ఇక్కట్లేనని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు అల్లం ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి లు అన్నారు.బుధవారం కడప నగరంలోని 28 వ డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్ర బాబు రాష్ట్రానికి అవసరమంటూ ప్రజలకు వివ రిస్తూ ప్రజలకు జరిగే మేలును వివరిస్తూ డివిజన్లో తిరిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28వ డివిజన్లో ప్రజల ఆదరణ మరువలేనిది అన్నారు. వైసిపి నాయకులు చెబుతున్నారు.వేల కోట్లు ఖర్చు పెట్టామని ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి అన్నారు. ఎక్కడ చూసినా మురుగు కాలువలు మురుగునీరు రోడ్లపై కొచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నార న్నారు. ఈ మురుగు నీళ్ల వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్పొరే షన్ అధికారులు తక్షణమే స్పందించి విష జ్వరాలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చేయాలన్నారు. రాష్ట్రంలో తుఫాన్ వల్ల రైతులు నష్టపోయారని చేతికికొచ్చిన పంట నేలపాలు అయిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. ముఖ్య మంత్రి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించి రైతులు నాదుకోవాలని కోరారు. డివిజన్లో తిరుగు తున్నప్పుడు డివిజన్ ప్రజలు చాలామంది తమ పింఛన్ పోయిందంటూ మా దృష్టికి తెచ్చారన్నారు. రాబోయేది తెలుగు దేశం ప్రభుత్వమేనని అధికారంలో కూర్చున్న వెంటనే అర్హులందరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎదురుచూస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్య మంత్రి చేసేందుకు ప్రజలు సుముఖంగా ఉన్నార న్నారు. మా నాయకులుచంద్రబాబునాయుడు మినీ మహా నాడులో6 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఉన్నట్లు తెలిపారు.అధికారంలోకివచ్చిన వెంటనే అందు బాటులోకి తీసుకొస్తారని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీనాయకులు తెలుగు దేశం పార్టీ నాయకులవి సానుభూతి పరులవి ఓట్లను తొలగించి వాటి స్థానంలో దొంగ ఓట్లు ఎక్కించారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటు ఉందో లేదో చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి జయరాం రెడ్డి చాంద్ బాషా ఇలియాస్ గౌస్ పీర్ ఇమ్రాన్ నజీర్ ఖాన్ దస్తగిరి సంపత్ జనసేన నాయకులు గౌస్ అబ్దుల్ మాలిక్ సలీం నాగార్జున రియాజ్ మామిళ్ళ శివ సుధాకర్ రెడ్డి మురళీ మోహన్ రెడ్డి మురళీ కృష్ణ యాదవ్ రాజయ్య శంకరయ్య రాజా మహిళా నాయకురాలు చిప్పగిరి మీనాక్షి తాటిగిరి నిర్మల అరుణ దేవి అమరావతి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీసాను భూతి పరులుడివిజన్‌ప్రజలు పాల్గొన్నారు.

# తుఫానుతో నష్టపోయిన అన్నదాతలను ఉదారంగా ఆదుకోవాలి

### – మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ డిమాండ్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని మదనపల్లి నియోజక వర్గం టిడిపి ఇంఛార్జ్,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం నియోజకవర్గంలోని,నిమ్మనపల్లి మండలంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మదనపల్లి నియోజకవర్గంలో వరి పంట బాగా దెబ్బతింద న్నారు.ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు తుఫాను తీవ్ర నష్టం కలిగించిందన్నారు.పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందించాలన్నారు.మండలంలో తీవ్రస్థాయిలో పంట నష్టం కలిగిన రైతులను కలసిమాట్లాడిఆదుకుంటామనిధైర్యంకల్పించారు.టిడిపి నిమ్మనపల్లి మం డలఅధ్యక్షులుపుర్రావెంకటరమణ,నాయకులు రెడెప్ప రెడ్డి,మునిరత్నం, మల్లి కార్జున,శ్రీనివాసులు,సుధాకర్‌రావు,శంకర,లక్ష్మన్నకార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ మెడలో బంగారు చైన్ దొంగలిస్తున్న నిందితుడు అరెస్ట్

### రూ ఆరు లక్షల విలువైన బంగారు ఆభరణాలను సీజ్ చేసిన పోలీసులు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మహిళ మెడలో బంగారు చైను దొంగలిస్తున్న నిందితున్ని బుధవారం మదనపల్లి ఒకటవ పట్టణ పోలీసులు బుధవారం రాత్రి అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి ఒకటో పట్టణ సిఐ మహబూబ్బాషా ఎస్ఐ హరిహర ప్రసాద్ మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లిలో పలుచోట్ల మహిళల మెడలో బంగారు కొలుచులను చోరీచేసిన నిందితుడుగా కురబలకోట మండలంలోని దాదంవారిపల్లెకు చెందిన సయ్యద్ మహబూబ్బీరా కుమారుడు సయ్యద్ బహదూర్ (24) బెట్టింగులకు బానిసై మహిళమెడలోనిబంగారుగొలుసులు దొంగలించే పాట అన్నారు. ఈ క్రమంలో నిందితుడు ఐదు కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి అరెస్టుచేశామని తెలిపారు. అరెస్టు చేసిన నిందితుడి వద్ద సుమారు ఆరు లక్షల బంగారుఆభరణాలనుస్వాధీనం చేసుకుని సీజ్ చేసి నట్లు తెలిపారు. నిందితుని పట్టుకోవడంలోప్రతిభకనబరిచినక్రైం బ్రాంచ్ పోలీసులను వెంకటేష్, చక్రవర్తి, జైనుద్దీన్, శంకర, టెక్నికల్ టీం రాఘవరెడ్డి, శ్రీ హర్ష, సిఐ అభినందించారు.

# బాబు ష్యూరిటి – భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినబాబు ష్యూరిటి – భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేనంద్యాలవరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థిఖంగా ఆదుకుంటారని, తల్లికి వందనం కింద బిడ్డలను చదివించడం కోసం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు తల్లి అకౌంట్ జమచేస్తారని,ఆడబిడ్డ నిధి ద్వారా 18సంవ త్సరాలు పైబడి 60సంవత్సరాలు లోపు ఉన్న మహిళలకు నెలకు రూ.15 వేలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం,గ్యాస్ సిలిండర్లను సంవత్సరానికి 3 ఉచితంగా అందిస్తారని, రైతులకుసంవత్సరానికిరూ.20వేలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, బచ్చలప్రతాప్, గురివిరెడ్డి, కళ్యాణి ప్రింటింగ్ ప్రెస్ డి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన



**కలికిరి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏరియా కోఆర్డినేటర్ రూతు అన్నారు.స్థానిక మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ నందు వెలుగు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఇప్పటినుండి బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులపై ఆకాంక్ష పెడుతూ వారు అనుకున్న గమ్యాన్ని చేరుకునే విధంగా చూడాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. విద్యాభ్యాసం నిర్వహించి ఏదైనా ఒక జీవన భృతి కోసం ఉద్యోగం చేసుకున్న తర్వాతే వివాహం చేసుకొనే విధంగా తనంతట తనే ప్లాన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు శుభ్రత చేసే పరికరాలు పంపిణీ

**రామాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠశాలలో పరిశుభ్రత కోసం శుభ్రత చేసే పరికరాలను బుధవారం మండల ఎంఈఓ లు రామకృష్ణుడు, జయచంద్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూప్రస్తుతసీజన్లో వర్షాలు పడుతున్న సందర్భంగా పాఠశాలలో గదులను శుభ్రం చేసేందుకు పాఠశాల ఆవరణలోని బాత్రూంలలో శుభ్రత కోసంబ్లీచింగ్‌పౌడర్,యాసిడ్,ఫినాయిల్‌వంటివిఆయా పాఠశాలలకు అందిం చామని తెలిపారు. కస్తూర్బా బాలికల పాఠశాల ఆదర్శ పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆయా పాఠశాలల సిబ్బంది కి అందజేశారు విద్యార్థుల ఆరోగ్యంకొరకువాటినిఉపయోగించి పరిశుభ్రత పాటించాలని వారు అన్నారు.



# నూతన గృహ ప్రవేశానికి హాజరైన కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లి అగ్రహారంలో ఉప మండలాధ్యక్షుడు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి బావమరిది శిరిగిరి ధర్మారెడ్డి నూతన గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివసాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, స్థానిక నాయకులురమణారెడ్డి,వెంకటేష్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ నేతలకు బంపర్ ఆఫర్ ఇచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు వర్గీయులు

**ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ :**150 కోట్లు ఇవ్వండి 2500 కోట్ల ఆస్తులు రాపించుకోండి అని టీడీపీ నేతలకు బంపర్ ఇచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు వర్గీయులు మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి, పద్మశాలి కార్పోరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాయకురాలు పద్మావతి సవాల్ చేసినారు. బుధవారం స్థానిక రాచమల్లు రాజన్న భోజన కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, పైన టీడీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని , ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి ఆస్తులు సంపాదించుకున్నారన్నారు. వీటిలో ఏవైనా అవినీతిసంపాదన ఉంటే వాటిని వెంటనే రీసెర్చ్ చేయించుకోవచ్చు అన్నారు. నేడేసబ్‌రిజిస్టర్‌ఆఫీస్ కి రావాలన్నారు ఎమ్మెల్యే రాచమల్లు చేస్తున్న అభివృద్ధిని చూసి ఏం మాట్లాడాలో తెలియక టీడీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలకు నిజాలు తెలుసు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎవరి వైపు నిలుస్తారో టీడీపీ నేతలకు అర్థమవుతుంది అన్నారు.





కడప నగరంలోని 19వ డివిజన్ యర్రముక్కపల్లిలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి మాధవి రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలుఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే పథకాల గురించి ప్రజలకు వివరించిన కడప టిడిపి ఇంచార్జి మాధవి రెడ్డికడప టిడిపి ఇంచార్జి మాధవి రెడ్డి కామెంట్స్ లిసీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సర పరిపాలన కాలంలో అభివృద్ధి శూన్యంఆంధ్రప్రదేశ్ కు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు తోనే సాధ్యం...టిడిపి జనసేన నాయకుల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారు.టిడిపి జనసేన నాయకుల పైన దాడులు చేస్తే సహించం...అధికార అహంతో ప్రవర్తిస్తున్నారు.టిడిపి నాయకుల ఆత్మస్థైర్యాన్ని భయభ్రాంతులకు గురి చేసేలా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు.జనసేన టిడిపి పొత్తుతో రాష్ట్రంలో విజయ డంకా మోగిస్తాం...కడప నగరంలో ఎక్కడ అభివృద్ధి జరిగింది.చిన్నపాటి వర్షానికి నగరం మొత్తం అతలాకుతలం...నగరం మొత్తం ఎక్కడ చూసినా మోకాళ్ళ లోతు వర్షం నీరు...వర్షం నీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మీ చౌంగ్ తుఫాన్ ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.కనీసం అంజాద్ భాష ప్రజల స్థితిగతులు కూడా తెలుసుకోలేదు.ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో చర్చించాల్సిన బాధ్యత కడప ఎమ్మెల్యే అంజద్ భాషా ది... గత రెండు రోజుల నుంచి కడప నగరంలో భారీ వర్షాలు కురిస్తే, కనీసం నగరంలో ఎక్కడ కూడా అంజాద్ బాషా ఫోటో కానీ కనిపించలేదు...కడప నగరంలో ఎలాంటి పరిస్థితుల్లో ఉందో...అంజద్ భాషా అనుచరులకు తెలియాలి.అంజాద్ బాషా డిప్యూటీ సీఎం పదవి భూఆక్రమణలకు చేయడానికి వాడుకున్నాడు తప్ప... ప్రజలకు సేవ చేయడానికి వాడుకున్నాడా ఏమైనా...

## కాలువల్లో పూడిక తీసే పనులు చేపడతాం...

### ఎంపీడీవో వెంకటరెడ్డి

**రాజుపాళెం మేజర్‌న్యూస్** : మైలవరం రిజర్వాయర్‌కి సంబంధించి నపంట కాలువలలో ఉపాధి హామీ పథకం ద్వారా పూడిక తీసే పనులను చేపడతామనిఎంపీడీవోవెంకటరెడ్డితెలిపారు.ప్రొద్దుటూరుఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్, డ్వామా పిడి యధుభూషణ్ రెడ్డి ఆదేశాల మేరకు పంటకాలువల్లో పూడికే తీసేందుకు ప్రణాళికలు రూపొందిస్తా మన్నారు. కాలువల్లోపేరుకుపోయినపూడికలవల్లరైతులకుచివరి ఆయకట్టు వరకుసాగు నీరుఅందెందుకుఇబ్బందిగామారిందన్నారు.ఎమ్మెల్యేఉన్నతాధికారుల సూచనలమేరకుఅంచనాలురూపొందించిపంటకాలువల్లోపనులు చేపడతామన్నారు